జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :289 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 24 జూన్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్నే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మార్పు చూపించాం

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పాలన
మూడు రాజధానుల పేరుతో జగన్ వంచన
రాజధాని లేకుండా చేసిన ఘనత వైకాపాది
జగన్ దెబ్బకు పారిపోయిన పారిశ్రామిక వేత్తలు
ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పోతున్నాం
సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో చంద్రబాబు

పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం అని వివరించారు.

2లో..



# అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులు

**గతంలో ఇచ్చిన సంస్థలకు అనుమతులు**
**రెండు సంస్థలకు కేటాయింపులు రద్దు**
**మంత్రివర్గ ఉపసంఘంలో పలుకీలక నిర్ణయాలు**
**వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ**

అమరావతి: మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో రాజధాని అమరావతి భూములకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి భూముపై 16 అంశాల అజెండాపై చర్చించి.. 12 అంశాలకు ఉప సంఘం ఓకే చెప్పింది. ఎయిర్ ఇండియా, అంబికా దర్బార్ బత్తికి ఇచ్చిన భూములపై సరైన స్పందన లేని కారణంగా వారిని రద్దు చేసినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.
సచివాలయంలో మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ సమాశేం జరిగింది.. రాజధాని ప్రాంతంలో పలు సంస్థలకు భూకేటాయింపులపై ఈ సమావేశంలో చర్చించారు.. సమావేశానికి మంత్రులు నారాయణ, భరత్, అధికారులు హాజరయ్యారు.. వర్చువల్ గా ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ హాజర య్యారు. 16 అంశాలకు గాను 12 అంశాలు మంత్రివర్గ ఉప సంఘంలో ఆమోదం జరిగిందని మంత్రి పొంగూరి నారాయణ వెల్లడించారు.. 2014- 19 కాలంలో రాజధానిలో భూములు కేటాయించిన సంస్థల్లో నాలుగు సంస్థలకి కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు.. సెంటర్ బ్యూరో ఆఫ్ ఇన్విసిగేషన్ కు రెండు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్టు మంత్రి నారాయణ తెలిపారు.. జియాలజీకల్ ఆఫ్ సర్వే సంస్థకు రెండు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఐదు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కు మూడు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. ఈ నాలుగు సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను రివైజ్ చేసి ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు.. ఇక, 2014- 19లో కేటాయించిన రెండు సంస్థలకు భూ కేటాయింపు లను రద్దు చేశాం.
గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్బత్తి కి భూ కేటాయింపులు రద్దు చేయగా.. కొత్తగా ఆరు సంస్థలకు భూ కేటాయింపులు చేశాం అన్నారు.. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్కమ్ టాక్స్ డిపా÷-టం÷-మెంట్ కు రెండు ఎకరాలు.. ఏపీ గ్రామీణ బ్యాంక్ కు రెండు ఎకరాలు.. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 0.4 ఎకరాలు.. ఇంటిలిజెన్స్ బ్యూరో కి 0.5 ఎకరాలు. బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ కి 0.5 ఎకరాలు.. బిజెపి పార్టీకి రెండు ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం.

# వైసిపివి దిగజారుడు రాజకీయాలు

అమరావతి:వైసీపీని చూస్తుంటే రాజకీయాలు దిగజారిపోయాయన్న ఆవేదన కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌కు మానవత్వం లేదు.. హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ఏపీ సచివాలయంలో హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని చెప్పుకొచ్చారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దయ, జాలి లేకుండా అతడ్ని ముళ్ల పొదల్లో పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే బతికేవారని హోంమంత్రి అనిత అన్నారు. దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పించి మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పర్యటన కొనసాగించారని ÷ర్ అయ్యారు. బెట్టింగ్‌లో అప్పులపాలై చనిపోయిన వ్యక్తికి విగ్రహం పెట్టించారని చెప్పుకొచ్చారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు.



# డబ్బుంది కదాని బలప్రదర్శనలా

**సింగయ్య మృతికి జగనే కారణం**

**పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు**



తిరుపతి: పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఏటూకూరు బైపాస్ వద్ద చీలి సింగయ్య మృతికి ముమ్మాటికీ జగన్ నిర్లక్ష్యమే కారణమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. చేసిన తప్పిదానికి క్షమాపణ చెప్పకుండా ఫేక్ వీడియో అని మభ్యపెట్టడం దారుణమని అన్నారు. తిరుపతిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ వ్యవహారశైలిపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మానవత్వం ఉంటే రూ.5 కోట్లో, రూ.10 కోట్లో పరిహారం ఇచ్చి క్షమించమని అడగాలి గానీ, ఐదేళ్లు నిద్రపోయి.. ఇప్పుడు ప్రజా సమస్యలంటూ బయల్దేరడం విడ్డూరంగా ఉందన్నారు. 'జగన్‌వి బలప్రదర్శన, జన సమీకరణ కార్యక్రమాలు తప్ప.. ప్రజల కోసం కాదు. డబ్బుంది, బలముందని జగన్ నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన జనసమీకరణాలకు అనుమతులు ఇవ్వొద్దని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. ఘటన జరిగిన సమయంలో కారులో ఉన్న వారందర్నీ విచారణకు పిలవాలి. కారు కింద ఓ మనిషి పడిపోయాడని కనీస స్పృహ లేదు. కారులో ఉన్న వాళ్లు అలాగే ముందుకు వెళ్లడం దారుణం. తప్పు జరిగితే ఒప్పుకోకుండా ఫేక్ అంటూ సమర్థించుకుంటారా? జగన్ సైడ్ బోర్డ్ మీద నిలబడి జనాలకు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆయన పర్యటనకు అనుమతి ఇచ్చింది దాదాపు 5 వాహనాలకే.



2లో..

# ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం

**సింఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు**

**25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన**



2లో..

# ఇరాన్ ప్రతీకార దాడులు.. అమెరికా సైనిక స్థావరాలపైకి క్షిపణులు

అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు చేపట్టినట్లు ఇరాన్ ప్రకటించింది.

# బనకచర్లపై ఎందాకైనా కొట్లాడతాం



హైదరాబాద్,జూన్23(ఆర్ఎన్ఎ): చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినేట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని నిర్ణయించారు.

సోమవారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం.

గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా

కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

# బోథ్ మండలంలో పెద్దపులి సంచారం

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో పెద్దపులి సంచారం కలకలం సృష్టించింది. బోథ్ మండల సరిహద్దు ప్రాంతంలో పెద్దపులి తిరుగుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఏమరకు అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో పెద్దపులి కనిపించింది. దానికి రెండేండ్ల వయసు ఉంటుందని గుర్తించారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. త్వరలో దానిని పట్టుకుంటామని వెల్లడించారు. కాగా, గత గురువారం బోథ్ అతవీ ప్రాంతంలో ఓ దూడపై పెద్దపులి దాడి చేసింది. దీంతో చుట్టుపక్కల తీవ్ర ఆందోళన నెలకొంది

# వేళ్లన్నీ ప్రభాకర్‌రావు వైపే..!

హైదరాబాద్: తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సోమవారం ఆరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే ఐదుసార్లు విచారణకు లోనైన ఆయన, ఈసారి కూడా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టుల ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు ప్రస్తుత ప్రభుత్వం స్పష్టమైన ఆధారాలతో నిర్ధారించింది. ఈ వ్యవహారంపై అధికారులు ప్రశ్నిస్తే ప్రభాకర్ రావు పూర్తిగా సహకరించట్లేదని సమాచారం. ఆయన నుంచి వచ్చే సమాచారంపై రాజకీయ పార్టీల నేతల ప్రమేయంపై స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఐదు విచారణల్లో ప్రభాకర్ రావు సూటిగా సమాధానాలు ఇవ్వకుండానే తప్పించుకుంటున్నారని తెలుస్తోంది. మావోయిస్టులతో సంబంధాల పేరుతో వందల మంది

రాజకీయ నాయకులు, పాత్రికేయుల ఫోన్‌లు ఒకేసారి ట్యాప్ చేయడం వెనుక ఉన్న కారణాలను ప్రశ్నించినప్పటికీ, ఆయన క్లారిటీ ఇవ్వలేదని సమాచారం. అందుకే ఈ వ్యవహారాన్ని సిట్ బృందం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశముంది. ఈ కేసులో ప్రస్తుతం మరికొంతమంది రాజకీయ నాయకుల స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు ఇవాళ రికార్డ్ చేయనున్నారు. మొత్తంగా చూస్తే, తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అనేక మలుపులతో ముందుకు సాగుతోంది.

# ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం




సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు

**25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటే .

బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

# ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ముందంజ



హైదరాబాద్: తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలలో ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా ప్రయోజన పథకాలను నిలిపి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్, గ్యాస్ బండకు రాయితీ బంద్, రాజీవ్ యువ వికాసం అమలుకు కాకముందే బంద్, గొర్రెల పంపిణీ మొత్తానికే బంద్.. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బందయినట్టే అని హరీష్ పేర్కొన్నారు. ఆత్మశుద్ధిలేని యాచార మదియేల, భాండశుద్ధి లేని పాకమేల? అనే సామెతను కోట్ చేస్తూ కాంగ్రెస్ నైతికతను ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ప్రారంభించిన పథకాలను అటకెక్కించి, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలును గాలికి వదిలేశారు అంటూ ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటి పరుగులు తీసినా, చేతల పరంగా మాత్రం ప్రజలు ఇంకా నిరీక్షణలోనే ఉన్నారని హరీష్ వ్యాఖ్యానించారు. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదని, పాలన అంటే ప్రతిపక్షాలపై కక్ష సాధించడమేనా? అంటూ ఆయన ప్రశ్నించారు. యాదవ, కురుమ వర్గాలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఆయన ప్రస్తావించారు. వంద రోజులలో గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పిన వాడివి, కానీ ఇప్పటి దాకా డిడి డిపాజిట్ చేసిన వారి సొమ్ము కూడా తిరిగి ఇవ్వలేని దుస్థితి మీది. మాటలు విని విసిగిపోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్ ముందు గొర్రెలతో నిరసన అని వ్యాఖ్యానించారు. మీ మోసాన్ని ప్రజలు గుర్తుంచుకుంటారు.. ఇంకా జాగ్రత్త పడకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు.

# విద్యార్థుల ఫీజు పోరు కార్యక్రమానికి తరలి వెళ్లిన వైసీపీ నాయకులు

**తుగ్గలి ఉదయం న్యూస్:**



వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం రోజున జిల్లా కేంద్రాలలో చేపట్టిన విద్యార్థుల ఫీజు పోరు కార్యక్రమానికి తుగ్గలి మండల వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఫీజు పోరు ప్లకార్డులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వారు నిరసనను వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన కూడా ఇంతవరకు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం జమ చేయలేకపోవడంతో వారు నిరసనను వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు ఇవ్వవలసిన బకాయిలను చెల్లించి న్యాయం చేయాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.లేనియెడల విడతల వారీగా ఫీజు పోరు కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,జడ్పిటిసి పులికొండ నాయక్,శ్రీరంగడు,మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్,మాజీ సర్పంచ్ ఎర్రగుడి రామచంద్రా రెడ్డి, బసిరెడ్డి,రామకొండ సుధాకర్ రెడ్డి, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,రాము నాయక్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మార్పు చూపించాం



అమరావతి: డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. 'మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని అన్నారు.

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. పోలవరం పూర్తయితే ఏపీకి నీటి సమస్య సమసిపోతుందని వెల్లడించారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టానని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ప్రకటించారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని ఉద్ఘాటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400 కోట్లు సాయం చేశామని చెప్పారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తామని మాటిచ్చారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12,500 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. తల్లికి వందనం హామీని పూర్తిగా నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం. 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం అని వివరించారు.

రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం అన్నారు. గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హర్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.

అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళుతున్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ.9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం' అని చంద్రబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఏడాది పాలనపై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురంధరేశ్వరి, లోకేష్ ప్రారంభించారు.

# ఇరాన్ ప్రతీకార దాడులు.. అమెరికా సైనిక స్థావరాలపైకి క్షిపణులు

ఇంటర్నెట్ డెస్క్: తమ అణు కేంద్రాలపై దాడులకు ప్రతీకారంగా అమెరికా సర్వశక్తులతో బదులిస్తామని ఇరాన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలపై దాడి చేసినట్లు ఇరాన్ ప్రభుత్వ టీవీ వెల్లడించింది. దోహాలోని యూఎస్ స్థావరంపై 6 మిస్సైళ్లను ప్రయోగించింది. ఈ దాడులను టెహ్రాన్ ధ్రువీకరించింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఖతార్ వెల్లడించింది. ఇరాన్ ప్రతీకార దాడులు చేయడంపై అమెరికా డొనాల్డ్ ట్రంప్ 'సిచువేషన్ రూమ్'కు వెళ్లి పరిస్థితులను గమనించారు. శక్తివంతమైన మిస్సైళ్లను ప్రయోగించినట్లు ఇరాన్ ఆర్మీ దళాలు తెలిపాయి. ఇరాన్ దాడుల వేళ ఖతార్, కువైట్, బహ్రెయిన్ తమ గగనతలాలను మూసివేశాయి. ఇరాన్ దాడుల నేపథ్యంలో ఎయిరిండియా కీలక నిర్ణయం తీసుకుంది. పశ్చిమాసియా, ఉత్తర అమెరికాలోని పలు నగరాలు, యూరప్ దేశాలకు తక్షణ విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. అంతకుముందు రెండు ఎయిరిండియా విమానాలను దారి మళ్లించారు. కువైట్‌కు బయలుదేరిన ఆకాశ విమానం 571 దాడుల నేపథ్యంలో ముంబయికి తిరిగివచ్చింది.

# మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపేదే లేదని హెూంమంత్రి అమిత్? షా స్పష్టం.!

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్



ఆయుధాలు విడిచి జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు వర్షాకాలంలో కూడా నక్సల్స్? ఏరివేత కొనసాగుతుందని, మార్చి 2026లోగా నక్సల్స్?ను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యం అన్నారు. ఆయుధాలు వదలిన వారిని తాము హృదయ పూర్వకంగా స్వాగతిస్తామని తెలిపారు. రెండు రోజుల పర్యటన సందర్భంగా పలు కీలక పనులకు శంకుస్థాపన ఆయన ఈ మేరకు ఛత్తీస్?గఢ్?లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఛత్తీస్గఢ్లో విష్ణు దేవ్ సాయి ప్రభుత్వం దూసుకు పోతుందని, నక్సల్స్? ఏరివేతలో అతిపెద్ద విజయం సాధించారని అమిత్ షా ప్రశంసించారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ను వేగవంతం చేయడమే కాకుండా, ఎప్పటికప్పుడు దానికి మార్గనిర్దేశం చేస్తూ వస్తుందని తెలిపారు. తాను గత పదకొండు సంవత్సరాలుగా ఛత్తీస్గఢ్కు వస్తున్నాని చెప్పారు. ఛత్తీస్గఢ్ను అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని వ్యాఖ్యానించారు. అంతకుముందు ఛత్తీస్గఢ్లోని నవ రాయ్పూర్ అటల్ నగర్లో మూడు నూతన కార్యక్రమాలకు అమిత్ షా ఆదివారం శంకుస్థాపన చేశారు. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ పనులు ప్రారంభించారు. వాటితో పాటు ఎన్ఎఫ్ఎస్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్, ఛత్తీస్గఢ్-ఐహబ్ కూడా ప్రారంభించారు.

# జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) జిల్లా కమిటీ ఎన్నిక

## జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎంపికైన విజయ్, భార్గవ్.

తుగ్గలి:ఉదయం న్యూస్:





జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తుగ్గలి మండల పాత్రికేయులు విజయ్ (వార్త),భార్గవ్ (ఉదయం న్యూస్) ఎంపికయ్యారు. ఆదివారం రోజున కర్నూలులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా మహాసభలను నిర్వహించారు. జేశాప్ ఉమ్మడి జిల్లాల మహాసభలకు ముఖ్య అతిథులుగా జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జ్ రమణా రెడ్డి,జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి,జేశాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా విజయ్,భార్గవ్ లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎంపిక కాబడిన విజయ్,భార్గవ్ లు మాట్లాడుతూ జేశాప్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు. తమపై నమ్మకం ఉంచి తమను ఎంపిక చేసినందుకు జేశాప్ రాష్ట్ర నాయకులకు,జిల్లా కమిటీ సభ్యులకు వారు ఒక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్,జిల్లా అధ్యక్షులు చిరంజీవి,రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అతి సార వ్యాధిపై అవగాహన కార్యక్రమం :



ఉదయం న్యూస్ శిరివెళ్ల

సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు అతిసారా వ్యాధి మాసోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సమావేశంలో డాక్టర్ ముకేశ్ మాట్లాడారు . స్టాప్ డయేరియా జూన్ 16వ తేదీ నుండి జూలై 31 వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.
ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో అతిసారా వ్యాధి ద్వారా సంక్రమించే మరణాలను తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ఇది నీళ్ల ద్వారా సంక్రమించే వ్యాధి అని అపరిశుభ్ర పరిసరాలు కలుషితమైన నీటి వల్ల వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు ఎక్కువగా నీరు లవణాలను కోల్పోయిన వాళ్లను డిహైడ్రేషన్ అంటామని దీనివలన ఎలక్ట్రోలైట్స్ డిస్టర్బ్ అవుతాయని తెలిపారు. తిరిగి నీటిని లవణాలను ఓఆర్ఎస్ ద్వారా భర్తీ చేసి నివారించవచ్చని తెలిపారు. 24 గంటల్లో మూడు నాలుగు సార్లు నీళ్ల విరేచనాలు అవుతుంటే అతి సారావ్యాధిగా అనుమానించవచ్చు అని తెలిపారు. 14 రోజులు అంతకన్నా ఎక్కువ రోజులు విరోచనాలు అవుతుంటే డిహైడ్రేషన్ మరియు పోషకాహార లోపము వల్ల అపాయం అని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో పిల్లలు అతిసారం సాధారణమని తెలిపారు. సాధారణంగా నీళ్ల విరోచనాలు మూడు నాలుగు రోజులలో తగ్గుతుంది అని తగ్గకపోతే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. తదనంతరము డాక్టర్ ఆంజనేయులు నాయక్ మరియు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఈ ఉధృత అతి సారా వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అతి సారా వ్యాధి అనుమానిత కేసులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు జింకుమాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. మరియు అతి సారా వ్యాధి నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకుఅవగాహన కల్పిస్తారని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడము చేతుల పరిశుభ్రత పాటించడము ముఖ్యమని తెలిపారు. చిన్నపిల్లలకు రోటా వైరస్ వ్యాక్సిన్ ఇప్పించడం ద్వారా అతిసారా వ్యాధి నుండి రక్షణ పొందొచ్చని తెలిపారు. నోరు ఎండిపోవడం కళ్ళు గుంతలు పడి పీక్కు పోవడం చర్మంపొడారిపోవడం శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వ్యాధి లక్షణాలని తెలిపారు. సురక్షితమైన నీటిని అంటే కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే త్రాగాలని నీటి వనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది సమస్యలను

## పరిష్కరించాలలని కోరుతూ కమిషనర్ కు వినతి పత్రం



ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

సచివాలయ ఉద్యోగులు స్వంత మండలంలో పనిచేసే వెసులుబాటును ప్రభుత్వం కల్పించాలని సచివాలయ సిబ్బంది డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఇంక్రిమెంట్లు, జాబ్ చార్ట్ అమలు, సీనియర్ అసిస్టెంట్ గా పే స్కేల్ వర్తింపు తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకుడు బాలస్వామి ఆధ్వర్యంలో కమిషనర్ కిశోర్ కు వినతి పత్రం సమర్పించారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆళ్లగడ్డ మండల మహాసభ నంద్యాల జిల్లా మహాసభ రాష్ట్ర మహాసభల నిర్వహణకై ఆళ్లగడ్డ ముఖ్య కార్యకర్తలు సమావేశం ఆళ్లగడ్డ పట్టణంలో నిర్వహించడం జరిగింది

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఈ సమావేశానికి ఆళ్లగడ్డ పార్టీ కార్యదర్శి కె భాస్కర్ అధ్యక్షత వహించారు
సమావేశానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రంగ నాయుడు గారు ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పి మురళీధర్ గారు సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు గారు ముఖ్యఅతిథిగా హాజరైనారు
సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ శాఖ నుంచి జాతీయ స్థాయి వరకు శత వార్షికోత్సవ సభలు ర్యాలీలు నిర్వహించాలని అన్ని మండల శాఖ కార్యదర్శిలకు పిలుపునివ్వడం జరిగింది పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో పోరాటాలు ఉద్యమాల ద్వారా విజయాలు సాధించి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం నిర్వహిస్తూ ఉంది 100 సంవత్సరాలైనా పార్టీ ప్రజల మన్ననలు పొందుతూనే ఉంది కేంద్రంలో రాష్ట్రంలో జరుగుతున్నటువంటి రాజకీయ స్థితిగతులు ప్రజా వ్యతిరేక విధానాలు కార్మిక కర్షక వ్యతిరేక చట్టాల ద్వారా పేద ప్రజలు రైతులు ప్రభుత్వ నిర్వాకాల వల్ల నలిగిపోతూనే ఉన్నారు కార్పొరేట్ శక్తులను ప్రభుత్వాలు పెంచి పోషిస్తున్నాయి ధనవంతుడు ఇంకా ధనవంతుడు అవుతున్నాడు పేదవాడు ఇంకా దరిద్రుడుగా తయారవుతున్నాడు దీనికి ఉదాహరణ గతంలో ఉన్న మిలియనీర్లు రెండింతలు అవ్వడమే నిదర్శనం స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంకా గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలు సెంటు వ్యవసాయ భూములేని వారు గ్రామంలో స్మశాన స్థలాలు కూడా లేని గ్రామాలు ఇంకా ఉన్నాయి ప్రభుత్వాలు మారుతున్న ప్రజల తలరాతలు మారడం లేదు అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రేపు నిర్వహించే మండల జిల్లా మహాసభలలో ప్రజల పక్షాన పోరాడడానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ఉద్యమాలు నిర్వహించాలని అందుకు జులై 17వ తేదీన ఆళ్లగడ్డ మండల మహాసభ వేదిక కాలున్నదని తెలియజేశారు ఈ మండల మహాసభ జీవంతం కోసం ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రజలు మేధావులు మిత్రులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో మంగళ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య బాల నరసింహుడు సిపిఐ మండల కార్యదర్శి పి బాల నరసింహుడు సిరివెళ్ల యూత్ నాయకులు పెద్దిరెడ్డి నాగ నరసింహుడు భోజనం రమణయ్య నాగ నరసింహుడు వెంకటేషమరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలి:

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్





ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో డయేరియా వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం, స్టాప్ డయేరియా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జులై 31వ తేదీ వరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా క్యాంపియన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో అస్వస్థతను తగ్గించడానికి, డయేరియా నిర్మూలనకు, శిశు మరణాలు సంభవించకుండా చేసేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అందజేస్తారని, ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా వాడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేసి తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంఈఓ లు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. శుభ్రమైన తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి విషయాలను గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ఆరోగ్య సిబ్బంది పై ఉందని అన్నారు.
అనంతరం ఈనెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు.

ప్రజావాణికి 263 దరఖాస్తులు

సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 263 దరఖాస్తులు వచ్చాయి.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీల సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కౌతాళం తాగునీటి సమస్య పరిష్కరించాలి సిపిఎం డిమాండ్....

కౌతాళం ఉదయం న్యూస్::

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసి ఎంపీడీవో వినతిపత్రం అందించారు.
సీనియర్ నాయకులు మల్లయ్య మాట్లాడుతూ కౌతాళంలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. కౌతాళంలో 10 ,12 రోజులకు ఒకసారి తాగునీరు వదులుతారు .అధికారుల దృష్టికి నీటి సమస్య గురించి తీసుకుపోయినా అధికారులు స్పందించడం లేదు .గత నెల రోజుల క్రితం ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నాగ మల్లయ్య 20 రోజుల్లోనే కౌతాళంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చి హామీని అమలు చేయడం లేదు. నాయకులు కలిసినప్పుడు ఏదో నాయకుల నుంచి తప్పించుకోవాలని ఉద్దేశంతో మాట ఇవ్వడము అయిన తర్వాత ఆ మాటని గాలికొదిలేస్తున్నారని ఆయన అన్నారు. ఎస్ ఎస్ ట్యాంక్ లో నీళ్లు ఫిల్టర్ కాకుండా పచ్చగా, వాసన తో నీళ్లు వస్తున్నాయి వర్షాకాలము కల్తీ నీళ్లు తాగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఎస్ ఎస్ ట్యాంక్ నుంచి ఫిల్టర్ చేసి నీళ్లు వదలాలని, కౌతాళంలో వెంటనే నీటి సమస్య పరిష్కరించాలని లేనిపక్షమున జూలై 10 వ తారీకు నుంచి ఆఫీసు ముందు రిలే నిరాహార దీక్షలు చేయగలమని ఆయన హెచ్చరించినాడు.
అందుకు ఎంపీడీవో , %=ఔ% ఏఈ నాగ మల్లయ్య కౌతాళంలో జూలై ఒకటో తారీకు లోపల అదనంగా పంపింగ్ మోటర్ ఏర్పాటు చేయగలమని, ఫిల్టర్ చేసి మంచినీళ్లు సప్లై చేయగలమని అధికారులు హామీ ఇచ్చినారు.
కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఉల్లిగయ్య, రామలింగ ,చిన్న మారయ్య, కార్యకర్తలు నాగరాజు హరిజన ,నరసప్ప, మహానంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆవిర్భావ దినోత్సవ సందేశం.

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

అక్రమ పాలనకు వ్యతిరేకంగా పదహారు సంవత్సరాల ప్రతిఘటన. ప్రియమైన! సోదర సోదరీమణులారా, పౌరులారా,ఈ రోజు మనం సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (%ాణూ×%) యొక్క 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇది స్వేచ్ఛ, సమానత్వం, ధర్మనిరుపేక్షతకు మద్దతుగా కొనసాగిన ఒక ప్రయాణం. 2009 జూన్ 21న, ఈ పార్టీ గళం లేని వారికి గళం కావాలన్న ఆశయంతో స్థాపించబడింది. న్యాయం, సమానత్వం, ధర్మనిరుపేక్షత, ు ఇవి వదులుకోలేని విలువలు అన్న విశ్వాసంతో ముందుకెళ్లింది . ఈ రోజు, ఆ విశ్వాసమే అత్యంత సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రజాస్వామ్యం పేరు చెప్పి నియంతృత్వం
2)నడిపే పాలనను మనం చూస్తున్నాము. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో ప్రజాస్వామ్యం రూపకల్పన మాత్రమే మిగిలింది. ఎన్నికలు జరుగుతున్నా, వ్యతిరేక స్వరాలు నిశ్శబ్దం చేయబడ్డాయి. పార్లమెంట్ కేవలం ప్రభుత్వ నిర్ణయాలను ముద్రించడానికే ఉంది. న్యాయవ్యవస్థ బలహీనపరిచబడింది. మీడియా స్వేచ్ఛ తగ్గింది. కేంద్ర సంస్థలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిని వేధించడానికి ఉపయోగించబడుతున్నాయి. మా జాతీయ అధ్యక్షులు ఎం.కె. ఫైజీ గారు జైల్లో ఉన్నారు. ఆయన చేసిన తప్పు ఏమిటంటే ు నిజాలను నిర్భయంగా చెప్పడం. ద్వేషాన్ని పాలనగా మార్చిన ప్రభుత్వం. 2014 నుండి, ముస్లింలు, దళితులు, క్రైస్తవులు, ఇతర అణచివేయబడిన వర్గాలు పౌరసత్వ హక్కుల నుండి వంచితులయ్యారు. మతం ఆధారంగా అత్యాచారాలు, "లవ్ జిహాద్" అనే నకిలీ కథలతో ముస్లింలపై దాడులు, మదర్సాలపై దాడులు, హక్కుల నిరాకరణ 3)ఇవన్నీ పాలనలో భాగమయ్యాయి. ఇది పాలన కాదు ు ఇది జాత్యాంహాc కార వర్ణ వివక్ష సామాజిక న్యాయం మరణించిందా డాక్టర్ అంబేద్కర్ను గౌరవిస్తున్నట్టు చూపించి, ఆయన ఆలోచనలన్నింటిని ధ్వంసం చేస్తోంది. రిజర్వేషన్లు తగ్గించడం, దళితులపై దాడులు పెరగడం, వెనుకబడిన వర్గాలకు అవకాశాల కొరత ు ఇవన్నీ అంబేద్కర్ కలలను వంచిస్తున్నాయి. జాతీయవాదం పేరుతో ఆర్థిక దోపిడీకార్పొరేట్లకు లాభాలు, కార్మికులకు దుర్భర జీవితం. రైతుల ఉద్యమాలను అణిచివేత, నిరుద్యోగం పెరుగుదల, ముస్లింలకు ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం తగ్గడం ు ఇవన్నీ ఆర్థిక అసమానతలకు నిదర్శనాలు. ఒక ఉద్యమం, కేవలం పార్టీ కాదు
4)మేము చట్టపరమైన పోరాటాలు చేస్తున్నాం, బాధితులకు న్యాయం కోసం కృషి చేస్తున్నాం, మత విద్వేషాన్ని ఎదురిస్తున్నాం. మా నాయకులు, కార్యకర్తలు అరెస్టులు, దాడులు, నిషేధాలు ఎదుర్కొంటున్నా ు వెనక్కి తగ్గడం లేదు. ఫైజీ సాహెబ్ను జైలులో పెట్టినా, మా పోరాటం నిలిచిపోదు. అది మరింత బలంగా సాగుతుంది. భయాన్ని అధిగమించి స్వేచ్ఛగా పయనించండిఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, మేము ప్రతి న్యాయపరుడైన భారతీయుడిని పిలుపునిస్తాం:మత విద్వేషానికి వ్యతిరేకంగా సంఘీభావంగా పోరాటం చేద్దాం. యువతను విద్యతో శక్తివంతం చేద్దాం. అంబేద్కర్ విలువలను మళ్లీ స్థాపిద్దాం. 5)రాజ్యాంగాన్ని రక్షిద్దాం. రాజకీయ ఖైదీలకు స్వేచ్ఛ కోసం పోరాటం చేద్దాం. జ్ఞాపకం, పోరాటం, ఆశపదహారు సంవత్సరాల క్రితం వెలిగించిన దీపం, నేటి చీకటిలో ఇంకా బలంగా వెలుగుతోంది. మేము భయపడటం లేదు.

# సింగయ్య మృతి లో జగన్ తక్షణం అరెస్ట్ చేయాలి

**టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఏ రాష్ట్రంలోనైనా ఏ జిల్లాలోనైనా చట్టం ముందు అందరూ సమానమే సినిమా నటులైన మాజీ ముఖ్యమంత్రి అయిన ఒకటే. మాజీ సీఎం జగన్ కారు ఢీకొనడంతో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందాడని ఆ మేర పోలీసులు కేసు నమోదు చేయడంతో సరిపెట్టుకోకుండా తక్షణం జగన్ అరెస్ట్ చేయాలి టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆయన సోమవారం హరి టవర్స్ నందు విలేకరులతో మాట్లాడారు సినిమా రిలీజ్ సందర్భంగా పేక్షకుల మధ్య జరిగిన తోపులాటలో ఓ మహిళ మృతి చెందడంతో హైదరాబాద్లో హైదరాబాద్ పోలీసులు ఆ చిత్రం హీరో అల్లు అర్జున్ అర్జున్ ను అరెస్ట్ చేసి జైలు కు పంపిన సంగతి ప్రజలు పోలీసులు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మన రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈనెల 18న బలప్రదర్శన కోసం జన సమీకరణ చేసి తన కారు తో సింగయ్య అనే వ్యక్తి మృతి కి కారకులయ్యారు అన్నారు. రాష్ట్ర పోలీసులు నింపాదిగా ఐదు రోజుల తర్వాత కేసు నమోదు చేశారన్నారు అయితే మృతి చెందిన సింగయ్య దళితులు కావడంతో ఎస్సీ ఎస్టీ కూడా సెక్షన్లు కూడా నమోదు చేయాలని కోరారు. కేసు నమోదు తో చేతులు దులుపుపోకుండా వెంటనే జగన్ను అరెస్టు చేసి జైలు పంపాలని డిమాండ్ చేశారు.కారు కింద కుక్కో కోడో పడినమనం తొంగి చూస్తామని అలాంటిది జగన్ తన కారు కింద ఓ వ్యక్తిపడిన వెళ్లిపోయాడు అంటే ఆయన రాక్షస వ్యక్తిత్వం బయటపడిందన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలను వైసీపీ కార్యకర్తలు రప్పా రప్పా నరుకుతామని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తే జగన్ సమర్థించడం క్షమించడానికి నేరం అన్నారు ఇలాంటి వ్యక్తి సమాజంలో ఉండే అర్హత లేదని జీవితాంతం జైల్లో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు ఈ విషయమై ప్రజాసంఘాలు కూడా స్పందించాలని కోరారు రాష్ట్ర పోలీసులు మీనమేషాలు లెక్కించకుండా జగన్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరించి సమాజంలో ఇలాంటి వ్యక్తుల ద్వారా శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు గోపిశెట్టి నాగరాజు గంధం ప్రసాద్ వెంకట సాయి లకిడి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తల్లికి వందనం.. ఇంటర్ విద్యార్థులకు డబ్బులు జమ ఎప్పుడంటే!

**ఉదయం న్యూస్**



ఏపీలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి తల్లికి వందనం పథకాన్ని జూన్ 12న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది 1వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు ఇంకా డబ్బులు జమ కాలేదు. వీరందరికి జులై 5న నగదును అకౌంట్లలో జమ చేయనుంది. విద్యార్థుల తల్లులకు నేరుగా ఆధార్ లింక్ ఉన్న బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. ఈ పథకం ద్వారా రూ.15 వేలు ఇవ్వాల్సి ఉండగా, రూ.13 వేలు జమ చేసి, మిగిలిన రూ.2 వేలు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తారు.

# కలిసికట్టుగా ముందుకు వెళతాం కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప నగరం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేర కడప జిల్లా టిడిపి అధ్యక్షులు పోలీట్ బ్యూరో సభ్యులు
రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ విప్ కడప శాసనసభ్యులు రెడ్డప్ప గారి మాధవి ఆదేశాల మేరకు అందూరి రాంప్రసాద్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వల్లి,సిలాస్ సారథ్యంలో
కూటమి ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు ఇంటింటా విజయ యాత్ర అన్న నినాదంతో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలందరికీ వివరించే దిశగా ఏర్పాటు చేసిన విజయ యాత్రలో భాగంగా కడప నగర టిడిపి కార్పొరేటర్లు,తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు, జనసేన నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు,బూతు ఇన్చార్జులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసిసుపరి పాలన తొలి అడుగు ఇంటింటా విజయ యాత్ర కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొనడమైనది ఈ విజయ యాత్రలో భాగంగా సూపర్ సిక్స్ మేనిఫెస్టో లో అమలు పరచిన కార్యక్రమాలు ఎన్టీఆర్ పెన్షన్ భరోసా అన్న క్యాంటీన్లు ఉచిత ఇసుక
ఉచిత దీపం సిలిండర్ అన్నదాత పిఎం కిసాన్ తల్లికి వందనం మత్స్యకారులకు 20వేల రూపాయలు నగదు పారితోషకంవిద్యార్థులకు మేలు రకమైనటువంటి సన్న బియ్యంతో డొక్కా సీతమ్మ గారివి మధ్యాహ్నం భోజనపథకం రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డు మంజూరు పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ స్పౌజ్ పెన్షన్ ద్వారా తక్షణమే పెన్షన్ మంజూరు చేసే విధానం, నిరుద్యోగ యువతీ యువకులకు డీఎస్సీ ద్వారా ఉద్యోగ కల్పనఉపాధి పరిశ్రమలను ప్రవేశ పెడుతూ జాబ్ మేళాలు ఇలా అనేక రకమైనటువంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరవేసే క్రమంలోరాష్ట్ర ప్రజలు పొందుకున్నటువంటి సంక్షేమ పథకాలను వారిగా రాష్ట్ర ప్రజలందరికీ తెలియపరుస్తూ ప్రతి డివిజన్ లో విజయాత్ర జరిపేలా సెలవిచ్చినటువంటి కార్యక్రమాన్ని విజయవంతం చేయు లాగున తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని కోరడమైనది

# డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా అవగాహనా కల్పించిన

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు.
తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు, యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూల్ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం కు కోహెడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. అభిలాష్. హాజరై విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి
దూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) జిల్లా కమిటీ ఎన్నిక

**జేశాప్ రాష్ట్రస్థాయి కమిటీ కు ఎంపికైన మోహన్.**

**జేశాప్ కర్నూలు జిల్లా అధ్యక్షులుగా చిరంజీవి ఎంపిక.**

**కర్నూలు:ఉదయం న్యూస్:**



కర్నూలు లోని జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ భవనం నందు ఆదివారం రోజున జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లాల మహాసభలను నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల మహాసభలో భాగంగా జేశాప్ రాష్ట్ర నాయకులు జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) కర్నూలు జిల్లా కమిటీను ఎంపిక చేశారు.జేశాప్ ఉమ్మడి జిల్లాల మహాసభలకు ముఖ్య అతిథులుగా జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జ్ రమణారెడ్డి, జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, జేశాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాత్రికేయులు వృత్తిపరంగా ఒడిదొడుగులను అధిగమించడానికి, ఆరోగ్యం,మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు జేశాప్ అసోసియేషన్ ఏర్పాటు చేసి,జిల్లాల వ్యాప్తంగా మహాసభలో ఏర్పాటు చేసి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ సందర్భంగా జేశాప్ రాష్ట్రస్థాయి కమిటీ సభ్యునిగా మోహన్ ను జేశాప్ రాష్ట్ర నాయకులు ఎంపిక చేశారు.అనంతరం జేశాప్ ఉమ్మడి కర్నూలు జిల్లా కమిటీ సభ్యులను రాష్ట్ర నాయకులు ప్రకటించారు.జేశాప్ జిల్లా అధ్యక్షులుగా చిరంజీవి,జేశాప్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా మిన్నల,జేశాప్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్యాం కుమార్, జేశాప్ జిల్లా ట్రెజరర్ గా శివరాజ్ కుమార్,జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా విజయ్,భార్గవ్,శేఖర్,శివ, సురేంద్ర లను జేశాప్ రాష్ట్ర స్థాయి నాయకులు ఎంపిక చేశారు.పాత్రికేయులందరూ ఐకమత్యంగా ఉండి జేశాప్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# దొరికిన వజ్రన్ని దేవస్థానం హుండీలో వేసిన భక్తుడు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని ప్రసిద్ధ ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపును అధికారులు నిర్వహించారు. హుండీ లెక్కింపు లో ఆలయ హుండీ నుంచి 1.39.6 క్యారెట్ల ముడివజ్రంబయటపడిందిఅంతేకాకుండా వజ్రంతో పాటు ఒక ఉత్తరం కూడా లభించింది. ఆ ఉత్తరంలో దాత తనకు ఈ వజ్రం దొరికిందని, అది నిజమైనదని నిర్ధారించుకున్న తర్వాతే స్వామివారికి సమర్పిస్తున్నానని పేర్కొన్నారు ఈ వజ్రాన్ని స్వామివారి ఆభరణాల తయారీకి వినియోగించాలని కోరాడులి.ఈ 1.39.6 క్యారెట్ల వజ్రం రేటు సుమారు రూ 70 లక్షలు నుండి రూ 2 కోట్లు ఉండే అవకాశం వుంది

# నీళ్ల కోసం ఖాళీ బిందెలతో భారీగా నిరసన

**15 వార్డు కాలనీవాసులు రోడ్డు మీద నిరసన**

**గ్రామ సర్పంచ్ రెండు రోజుల్లో పరిష్కరిస్తాం**

**కౌతాళం ఉదయం న్యూస్**



:: గత 12. 14 రోజుల నుంచి నీళ్ళు లేక విలవిల లాడిపోతున్నామని ఎన్నోసార్లు సచివాలయం కెళ్ళి ఫిర్యాదు చేశామని అయినా అప్పటికి మాత్రమే చేస్తాం చూస్తాం అన్నారు తప్ప గత 14 రోజుల నుంచి నీళ్లు అందించలేకపోయారని అందుకే బిస్మిల్లా సర్కిల్లో ఖాళీ బిందెలతో కుర్చీలు కూర్చుని నిరసన తెలుపుతున్నామని 15 వార్డు కాలనీవాసులు వారి ఆవేదన తెలిపారు. వారు మాట్లాడుతూ 10 12 రోజుల నుంచి నీళ్లు లేక వచ్చిన కొన్ని నీళ్లకే పరిమితం అవుతుందని ఆ నీళ్లు తాగలేక కడుక్కోలేకపోతున్నామని నీళ్లు ఫిల్టర్ లేక వస్తున్నాయని అందులో పురుగులు , బురద నీళ్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో ఎన్నోసార్లు విన్నవించుకున్నామని అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ మహిళలు తమ గోడును వెళ్ళబుచ్చారు. భారీగా కాలనీ వాసులు తరలివచ్చి నిరసన తెలపడంతో బిస్మిల్లా సర్కిల్లో భారీగా వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి . గ్రామ సర్పంచ్ మీ కాలనీలో నీళ్లు వదులుతాం ఎక్కడ నీళ్లు రాకపోతాయో రెండు రోజుల్లో కొత్త పైపులు వేసి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో 15వ వార్డు కాలనీవాసులు నిరసన విరమించుకున్నారు. ఇప్పటికైనా నాలుగు ఐదు రోజులు కాలనీవాసులకు అందించాలని వారు గ్రామ సర్పంచులు విన్నవించుకున్నారు. రెండు రోజుల్లో పరిష్కారం కాకపోతే మళ్లీ బిస్మిల్లా సర్కిల్లో నిరసన వ్యక్తం చేస్తామని కాలనీవాసులు పేర్కొన్నారు.

# అన్ని వర్గాలను మోసగించిన కూటమి ప్రభుత్వం

**రాయచోటి,జూన్ 23 (ఉదయం ప్రతినిధి)**



అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం మోసగించిందని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా చేసి ఆరోపణలు గుప్పించారు సోమవారం రాయచోటి కలెక్టరేట్ ఎదురుగా వైకాపా ఆధ్వర్యంలో యువత పోరు దర్గా నిర్వహించారు ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ యువత,విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చలగా ట పాడుతోందని విమర్శించారుయువతకు చంద్రబాబువెన్నుపోటు..శఠగోరం..ఉద్యోగం లేదు..భృతి లేదు..భవిష్యత్తే లేదా?లి ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు..జాబ్ క్యాలెండర్ అంటూ దగా..ప్రతి నిరుద్యోగికి నెలకు రూ 3 వేలు భృతి ఇస్తామంటూ మోసం.. ఫీజు బకాయిలతో ఉన్నత విద్యకు దూరం అవుతున్న యువత.పేరుకుపోయిన ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు..లి బకాయిలువిడుదల చేయకుండా మొండికేస్తున్న ప్రభుత్వం..లి అప్పులు చేసి చదువు కుంటున్న పేద విద్యార్థులు.
యువతకుఏడాదికి 4 లక్షల ఉద్యోగాల కల్పన ఎక్కడా ఉద్యోగం వచ్చే వరకూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ 3 వేలు భృతి ఎక్కడా?లి
కూటమి అధికారం చేపట్టి ఏడాది గడిచినా జాబ్ క్యాలెండర్ ఊసేలేదు. నిరుద్యోగ భృతి లేదు.ఫీజు రీయంబర్స్ మెంట్ అందక ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా యూటర్న్ తీసుకున్న కూటమి సర్కారును చూసి మోసపోయామంటూ అన్నమయ్య జిల్లా యువత ఆవేదన వ్యక్తం చేసింది. ఉద్యోగాల కల్పన మాట దేవుడెరుగు కానీ ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతున్నారంటూ మండిపడ్డారు భృతి ..భ్రాంతి.. ఏటా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలతో జనవరి 1 న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న ప్రభుత్వం ఆ ప్రస్తావన ఎత్తడం లేదు. ఏడాదిగా జిల్లాలో వేలమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదు.ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ 3 వేలు హామీపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదు యువగళం..అపద్దాల మయం.. అంటూ ఆరోపించింది

ఎన్నికల్లో యువత ఓట్లను గాలం వేసేందుకు యువగళం పేరుతో నారా లోకేష్ ఊరూ వాడా తిరుగుతూ అబద్దాల మాటలతో ముఖాముఖి పేరుతో సభలు నిర్వహించారు. ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేస్తామని,ప్రభుత్వ ఉద్యోగాలను ఏటా 4 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఉదరగొట్టారు. అధికారం చేపట్టి విద్యామంత్రిగా తనకు మాత్రమే ఉపాధి కల్పించుకుని నిరుద్యోగులకు అన్యాయం చేసారు.2024 జూన్ నుంచి ఏడాది గా ఒక్క ఉద్యోగాన్ని భర్తీ చేయలేని అసమర్థ ప్రభుత్వం గా చరిత్ర పుటల్లోకి ఎక్కింది.ఫీజు రీఎంబర్స్ మెంట్నుఆటకెక్కించింది.జిల్లాలోని వేలాది మంది విద్యార్థులు అప్పులు చేసి ఫీజులు కట్టుచున్నారు.వలసలే గతి.జాబ్ క్యాలెండర్ లేక, నిరుద్యోగ భృతి అందక ఉన్నత చదువులు చదివిన యువతీ యువకులు వలసబాట పట్టుచున్నారు. బిటెక్,ఎంటెక్, పీజీలు చేసిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు రాక ప్రయివేటు రంగాలపై మొగ్గు చూపుతున్నారు. ఉన్నత చదువులు చదివి అరకొర జీతంపై ఆధారపడి ఇతర రాష్ట్రాలలో ప్రయివేట్, వ్యాపార సంస్థలలో పనిచేస్తున్న వారు తాము చదివినచదువుకు తగ్గ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారు. వందలాది మంది నిరుద్యోగులు స్థానికంగానే చిన్నపాటి ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెలిబుచ్చుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వయస్సు దాటి పోవుచుండడంతో వివిధ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారు.హామీలిచ్చి.. తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ తో పాటు 146 హామీలను ఇచ్చి గద్దెనెక్కింది.ఏడాదిగా రెండు హామీలను మాత్రమే అమలు చేశారు.మిగిలిన హామీలను అమలు చేయకుండా ఆటకెక్కించారు.2014 పాలనా కాలంలో కూడా చంద్రబాబు నిరుద్యోగులను మోసం చేసారని మండిపడుతున్నారు.ఒక్క నోటిఫికేషన్ లేదుకూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలకు డి ఎస్ సి మినహా ఒక్క నోటిఫికేషన్ విడుదల కాలేదు.మెగా డి ఎస్ సి అంటూ ప్రమాణ స్వీకారం చేసిన రోజే తొలి సంతకం చేసినా ఏడాది తర్వాత డి యెస్సీ చేస్తూ ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా 705 మొత్తం నోటిఫికేషన్ విడుదల చేసారు. వేలాది మంది ఉపాధ్యాయుల కొలువులు వస్తాయని ఆశించిన నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు.ఈ పోస్టుల కోసం 15,782 మంది నిరుద్యోగులు పోటీ పడుచుండడం గమనార్హం. పోలీసు కానిస్టేబుల్స్ రిక్రూట్ మెంట్ ఉంటుందని పోలీసు ఉన్నతాధికారులు చెప్పడంతో ఆ కొలువుల కోసం యువత శిక్షణ తీసుకునేందుకు రూ వేలల్లో ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి నిరుద్యోగులకు భృతి కల్పిస్తే కొంత వెసులు బాటు ఉంటుంది .పాతబకాయిలు ఇచ్చిన ఘనత జగన్ దే.పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్తశుద్ధితో ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేశారు.ప్రతి త్రైమాసికానికి ముందే నిధులు విడుదల చేసారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఖాతాలలోకి ఫీజు మొత్తాన్ని జమ చేసే విధానాన్ని అమలు చేశారు. 2017-2019 కాలంలో అప్పటి టి డి పి ప్రభుత్వం పెట్టిన ఫీజు బకాయిలును సైతం జగన్ చెల్లించి పెద్ద మనసు చాటుకున్నారు.గత జగన్ ప్రభుత్వమెంతో ఘనంయువతకు ఉపాధి,ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 2.25 లక్షల సచివాలయాలలో శాశ్విత ఉద్యోగాలను భర్తీ చేసింది.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారి ఇంత పెద్దఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్ కు దక్కుతుంది. హెల్త్ క్లినిక్ లలో ఎం ఎల్ హెచ్ పి పోస్టులను కల్పించారు. ఆర్ టి సి ఉద్యోగాలను ప్రభుత్వంలో విలీనం చేసి ఊరట కల్పించారు.1.50 లక్షల వాలంటీర్లను నియమించారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు బాసటగా ఆప్కాస్ ను తీసుకువచ్చారు. పారిశుధ్య కార్మికులకు,ఆశా వర్కర్లకు, అంగన్వాడీ లకు వేతనాలు పెంచారు.కూటమి తొలగించిన ఉద్యోగాలు. ఎక్కడ అని ప్రశ్నించారు వాలంటీర్లు, బేవరేజ్ %ఎబ%లో ఉద్యోగాలు, ఎం డి యు ఆపరేటర్లు, హెల్పర్లు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్లు, ఏపిఎండిసి ఉద్యోగాలు ఉన్నాయని వివరించారు

# మాజీ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసిన నూతన అధ్యక్షులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలం జాప్లా తాండ గ్రామానికి చెందిన నారాయణ నాయక్ ను వైఎస్ఆర్ పార్టీ ఎస్టీ సెల్ రాయలసీమ జోనల్ విభాగం అధ్యక్షులుగా,తుగ్గలి దివ్యాంగుల విభాగం అధ్యక్షునిగా లక్మా నాయక్ ను వైఎస్ఆర్సిపి కేంద్ర కమిటీ ఎన్నిక చేసింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సోమవారం రోజున కర్నూలులో గల పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ను మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.తమపై నమ్మకం ఉంచినందుకు శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నూతన అధ్యక్షులు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వైఎస్సార్సీపీని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు, నాయకులతో సమష్టిగా కృషి చేయాలని,అలాగే కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్, జడ్పీటీసీ పులికొండ నాయక్,రాము నాయక్,సుధాకర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, లక్ష్మణ స్వామి,ఆనంద్ మరియు తుగ్గలి మండలం వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# స్పెషల్ డ్రైవ్

**జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.**

కడప జిల్లా...



వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' స్టిక్కర్ లపై స్పెషల్ డ్రైవ్

సంబంధంలేని వారు స్టిక్కర్లు వినియోగిస్తే చర్యలు

అనధికారికంగా సైరన్లు వినియోగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం

జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ హెచ్చరిక

కడప జూన్ 23: జిల్లాలో కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్.పి గారు పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'ప్రెస్', 'పోలీస్' విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేకమని ఎస్.పి గారు తెలిపారు. సంబంధిత గుర్తింపు కార్డులు లేకుండా తిరిగే వారి వాహనాలను స్పెషల్ డ్రైవ్ చేపట్టి తనిఖీ చేయడం జరుగుతుందని ఎస్.పి తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే, కొందరు అనధికారికంగా వాహనాలకు సైరన్లు బిగించి ధ్వని కాలుష్యానికి, తోటి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు తెలిసిందని, అలాంటి వాహనాలను తనిఖీలలో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



రాజధాని అమరావతిలో సచివాలయం సమీపంలో ఏర్పాటుచేసిన "సుపరిపాలనలో తొలి అడుగు" సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ గారు,కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా గారు

# అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్న సమాచార శాఖ డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్యకు ఘనంగా వీడ్కోలు




**డిఐపిఆర్ఓ పురుషోత్తం సేవలు సంతృప్తి నిచ్చాయి : డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య**

నంద్యాల, జూన్ 23:

నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుంచి డిపిఆర్ఓగా మరియు ఇన్చార్జి డిఐపిఆర్ఓగా సమర్థవంతంగా పనిచేసి అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన జే.మల్లికార్జునయ్యకు నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది సోమవారం కలెక్టరేట్లోని ఆ శాఖ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జునయ్య నుంచి నూతనంగా డిఐపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్లు ఆంజనేయులు, ఇష్తాకర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని వివరించారు. డిపిఆర్ఓ ఇక్కడ పనిచేసిన కాలంలో సమాచార శాఖకు అటు జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని, అలాగే శాఖలోని ఉన్నతాధికారుల మన్ననలు కూడా అందుకున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య మాట్లాడుతూ.... నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా ఉన్నతాధికారులు, డిఐపిఆర్ఓ, సిబ్బంది, మీడియా మిత్రుల సహకారంతో సమాచార శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగానన్నారు. ప్రతీఒక్కరి సహకారం వల్లే విజయవంతంగా విధులను నిర్వహించామని, ఇక్కడ చేసిన సేవలు ఎంతో సంతృప్తినిచ్చాయని, ఇందుకు సమష్టి కృషే కారణమని పేర్కొన్నారు.
కష్టపడి పనిచేస్తే ఎవరికైనా గుర్తింపు వస్తుందని చెప్పారు.
ఈ సందర్భంగా శాఖాపరంగా తన అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు.
విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, మీడియా మిత్రులు ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 30న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు...!?




కూటమి ప్రభుత్వం తన ఎన్నికల హామీల్లో ప్రధాన హామీ అయిన తల్లికివందనం పథకాన్ని అమలు చేయగా, మరో ప్రధాన హామీ అయిన 'అన్నదాత సుఖీభవ' పథకం ఇంకా అమలు కాలేదు. వ్యవసాయం చేసే ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఇస్తామని కూటమి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. దీని కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6వేలు ఇవ్వనున్నాయి. అయితే ఈ పథకం అమలులో భాగంగా మొదట విడత రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు, కేంద్ర ప్రభుత్వం రెండు వేల రూపాయిలు ఇవ్వనున్నాయి. దీనిలో భాగంగా ఈ పథకాన్ని ఈనెల 20వ తేదీన అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా హామీ ఇచ్చారు. అయితే..ఆ హామీ ఇంకా నెరవేరలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.5వేలు నిధులు రాష్ట్ర ప్రభుత్వం వద్ద రెడీగా ఉన్నా..పథకం మాత్రం అనుకున్న విధంగా అమలు కాలేదు. రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తోన్న ఈ పథకం అమలు వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తోంది. దీనికి ప్రధాన కారణం సాంకేతిక సమస్యలే. ఈ సమస్యలకు గత వైకాపా ప్రభుత్వ నిర్వాకమే ప్రధాన కారణం. రైతుల భూముల రీ సర్వే పేరిట వైకాపా ప్రభుత్వం రైతుల భూములతో చెలగాటమాడుకుంది. దీంతో ఇప్పుడు ప్రభుత్వం అమలు చేయబోయే 'అన్నదాత సుఖీభవ' పథకానికి అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా ఎల్పిఎం(ల్యాండ్ పార్సిల్ మ్యాప్)వ్యవస్థతో వెబ్ల్యాండ్లో సమస్యలు వస్తున్నాయి. రీ సర్వే సమయంలో ఐదారుగురు రైతులను కలిపి సంయుక్తంగా ఎల్పిఎం నెంబర్ను కేటాయించారు. ఇప్పుడు అది సమస్యలను సృష్టిస్తోంది. ఇలా నమోదు అయిన రైతులకు ఎలా ఈ పథకాన్ని అమలు చేయాలనే సందేహాలు
అధికారుల్లో నెలకొన్నాయి. దీనిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీని వల్ల ఈ పథకం అమలు ఆలస్యం అవుతుందని
తెలుస్తోంది. ఇదే కాకుండా గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఆధార్ అనుసంధానం, మ్యూటేషన్లు, మృతుల పేర్లతో భూములు
ఉండడం, 1బీలు రాకపోవడం, తాసిల్దార్ల డిజిటల్ సంతకాలు లేకపోవడంతో అర్హులు జాబితా గుర్తించడం ఆలస్యం అవుతోంది. దీంతో సొమ్ములు ఉన్నా ఈ పథకం అమలు ఆలస్యం అవుతోంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం అర్హుల జాబితాలు తయారు కావడానికి ఇంకా కొంత సమయం పడుతుంది కనుక..ఈ నెలాఖరు నాటికి 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు కావచ్చని తెలుస్తోంది.

# సమానత్వం పారమైంది!!



**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

పిల్లలు ఏం చూస్తారో అదే నేర్చుకుంటారు ఇంట్లోనూ బయటా ఎక్కడా వారికి సమానత్వం కనిపించడం లేదు కాబట్టే పురుషాధిక్యత తరతరాలుగా కొనసాగుతోంది. సమాజానికి అవసరమైన ఆ మార్పును పాఠ్యపుస్తకాల ద్వారా తేవాలన్న ఆలోచన, తదనుగుణమైన ఆచరణ కొంతకాలంగా పలు దేశాల్లో చోటు చేసుకుంటున్నాయి. మూడేళ్ల వ్యవధిలో పదో తరగతి వరకూ సరికొత్త పాఠ్యపుస్తకాలను రూపొందించి కేరళ ప్రభుత్వం ఆ దిశగా గొప్ప ముందడుగేసింది.నాన్న వంటింట్లో కింద కూర్చుని కొబ్బరి తురుముతుంటే అమ్మ వంట చేస్తుంటుంది. మూడో తరగతి మలయాళం పాఠ్యపుస్తకంలోని బొమ్మ ఇది. ఇంగ్లిష్ పుస్తకంలో ఉన్న మరో బొమ్మలో తల్లి పాపాయికి జడ వేస్తుండగా తండ్రి వంట చేస్తుంటాడు. ఇంకో పాఠ్యపుస్తకం కవర్ పేజీ మీద చక్రాలకుర్చీలో ఉన్న పాప బొమ్మ ఉంది. వెయ్యి మాటలు చెప్పే అర్థాన్ని ఒక్క చిత్రం చెబుతుందంటారు, దానికి సాక్ష్యంగా నిలుస్తున్నాయీ బొమ్మలు. ఎప్పుడో జరగాల్సిన మార్పు ఇది. ఇన్నాళ్లూ జెండర్ ఈక్వాలిటీ, ఇంక్లూజన్ లాంటి వాటి గురించి పిల్లలకు చెప్పాలంటే చాలా కష్టంగా ఉండేది. పిల్లలకు ఆ దృశ్యాలు ఎక్కడా కనిపించవు కాబట్టి చెబితే అర్థమయ్యేది కాదు. ఇప్పుడు మా పని తేలికవుతుంది, అని సంతోషిస్తున్నారు అక్కడి టీచర్లు.కేరళ ప్రభుత్వం పాఠశాల స్థాయిలో ఒకటి నుంచి పది తరగతుల వరకూ పాఠ్యాంశాలను మార్చే ప్రణాళికకు మూడేళ్ల క్రితమే శ్రీకారం చుట్టింది. ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో 26 నిపుణుల బృందాలను ఏర్పాటుచేసింది. అప్పటి పాఠ్యపుస్తకాలను పరిశీలించి అంతరాలను గుర్తించమంది. జెండర్ ఒక్కటే కాకుండా మరెన్నో అంశాలను ఈ బృందాలు పరిశీలించాయి. అనంతరం శిక్షణ పొందిన వెయ్యి మంది ఉపాధ్యాయులు ఈ క్రతువులో పాలు పంచుకుని దాదాపు 450 టైటిల్స్ని సరికొత్తగా తీర్చిదిద్దారు. కేరళ ఎస్సీఈఆర్టీ 2007 తరవాత ఇంత పెద్దయెత్తున పాఠ్యపుస్తకాలు మార్చింది ఇప్పుడే. 2024-25లో అయిదు తరగతులు, 2025-26 విద్యాసంవత్సరానికి మిగిలిన అయిదు తరగతులు పూర్తిచేసింది. భాష మాత్రమే కాకుండా కాలానుగుణమైన, నేటి సామాజిక పరిస్థితులకు తగిన సమాచారంతో రూపొందాయీ పుస్తకాలు. ఒక్కసారి పాఠ్యపుస్తకాలు మారిస్తే పనైపోయిందనుకోవడం లేదు అక్కడి ప్రభుత్వం. నాలుగైదు నెలల తరవాత కొత్త పాఠ్యాంశాలపై టీచర్లు, తల్లిదండ్రుల అభిప్రాయాలూ సూచనలూ తీసుకుని అవసరమైన మార్పులూ చేర్పులూ చేయనుంది.
ఎందుకీ మార్పు?జెండర్ స్టీరియో టైప్స్ పిల్లల మనసుల్లో నాటుకుపోవడానికి పాఠ్యపుస్తకాలే ప్రధాన కారణమని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. 2019లో జరిగిన కోస్తాస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అధ్యయనంలో ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాల్లో, ఉపాధ్యాయులు వాడే బోధనా పరికరాల్లో పిల్లలు చూసే బొమ్మలు వాళ్ల చిన్ని మెదళ్ల మీద చెరగని ముద్ర వేస్తున్నాయని తేలింది. ఆ బొమ్మల్లో అమ్మలు వంట, ఇంటిపనులు చేస్తూంటారు. నాన్నలు పేపరు చదువుతారు, ఆఫీసుకు వెళ్తారు. అమ్మాయిలు లక్కపిడతలతో, అబ్బాయిలు బంతితో ఆడుకుంటారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న గ్లోబల్ జీనియస్ స్కూల్ ను సీజ్ చేయాలి.

**ప్రచారాన్ని అడ్డుకొని,ఫ్లెక్సీలను తొలగించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.**

**ఏఐఎస్ఎఫ్ పోరాటానికి స్పందించిన ఎంఈఓ, గ్లోబల్ జీనియస్ పాఠశాలను సీజ్ చేస్తూ నోటీసులు.**

**మండలంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు విఫలం.**

**ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే విద్యాసంస్థల ముందు ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్**



ఉదయం న్యూస్ :దేవనకొండ జూన్ 23

మండల కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న గ్లోబల్ జీనియస్ స్కూల్ ను తక్షణమే సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. శరత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో ఆందోళన నిర్వహించి, అనంతరం ఎంఈఓ తిమ్మారెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న గ్లోబల్ జీనియస్ పాఠశాల ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండా నడుస్తుందని ఆరోపించారు. రంగురంగుల కరపత్రాలు, పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో ప్రచార ఆర్భాటాలు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆ మాటలు చెప్పి, ఇతర పెద్ద పెద్ద నగరాల నుంచి అనుభవజ్ఞుల చేత ఇద్దరు బోధిస్తున్నామని తల్లిదండ్రులకు ఎరా వేసి, అడ్మిషన్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మౌలిక సదుపాయాలు లేకుండా, రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తూ, పెట్రోల్ బంక్ కు కూత వేటు దూరంలోనే పాఠశాల నిర్మాణం చేపట్టి, విద్యార్థులను మరింత ప్రమాదంలోకి నెట్టే ప్రయత్నాలు యాజమాన్యం చేస్తుందని ధ్వజమెత్తారు. బెంగళూరు బేస్ స్కూల్ సిస్టమని, ఎలాంటి అర్హతలేని టీచర్ల నియమించుకుంటూ, ఇన్స్పైరింగ్ ఫ్యాకల్టీ అంటూ, క్వాలిటీ ఎడ్యుకేషన్ అంటూ, అడ్వాన్స్ ప్లే మెథడ్స్ టీచింగ్ అంటూ అనేకంగా అసత్య ప్రచారాలను చేసి, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. మండలంలో ప్రవేట్ పాఠశాలలో అనేకంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా పాఠశాలలో నడుపుతున్నారని అన్నారు. అక్క బోనాలు లేకుండా రేకుల చెల్లెలు తరగతులు నిర్వహిస్తున్నారని, రవాణా బస్సులు మరియు ఇతర వాహనాలకు ఎలాంటి ఫిట్నెస్ లేకుండా వందలాది మంది విద్యార్థులను తిప్పుతున్నారని అన్నారు. ఫైర్ అనుమతులు లేకుండా చాలా ప్రైవేట్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని అన్నారు. అవునా తక్షణమే జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు స్పందించి అలాంటి విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల ముందు ప్రత్యక్ష ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మధు, నాయకులు రవి, జగన్, మబు,విష్ణు, భాస్కర్,మను,అఖిల్,రాజు తదతరులు పాల్గొన్నారు.

**ఏఐఎస్ఎఫ్ పోరాటానికి స్పందించిన ఎంఈఓ..**

గ్లోబల్ జీనియస్ పాఠశాల ముందు ఏఐఎస్ఎఫ్ చేసిన ఆందోళనకు ఎంఈఓ తిమ్మారెడ్డి స్పందించారు.పాఠశాలను సీజ్ చేస్తూ, నోటీసులు జారీచేసి, పాఠశాలకు అంటించారు. మండల చుట్టుపక్కల గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పొద్దని తెలిపారు.

# కర్నూల్ జిల్లాలో యువత పోరు కార్యక్రమం విజయవంతంగా ముగింపు


**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి,**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన యువత పోరు ధర్నా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారు, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు వై. శివారెడ్డి గారు నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా బుట్టా ప్రతుల్ గారు మాట్లాడుతూ "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోంది. ముఖ్యంగా నిరుద్యోగ యువతను అనాదరిస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇప్పటివరకు అమలుకాలేదు. ఏడాది కాలంగా ఉద్యోగాల కల్పన జరగకపోవడమే కాదు, ఉన్న కొద్దిమంది ఉద్యోగులకూ భద్రత లేకుండా పోతోంది" అని అన్నారు. ప్రస్తుతం నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళనలో ఉందని, ప్రభుత్వ నిర్లక్ష్యంపై యువజన విభాగం శబ్దాన్ని పెంచాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. అందుకే ఈరోజు యువతతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శులు బుసిన చంద్రశేఖర్, ధరణి, కర్నూలు జిల్లాకు చెందిన వివిధ నియోజకవర్గాల యువజన విభాగ అధ్యక్షులు నజీర్ (యెమ్మిగనూరు), దుర్గ ప్రసాద్ (పాణ్యం), బాలు (కర్నూలు), వెంకటేష్ (కోడుమూరు), అశోక్ రెడ్డి (పత్తికొండ), అశోక్ నాయుడు (ఆలూరు), రాజశేఖర్ రెడ్డి (మంత్రాలయం), ఎమ్మిగనూరు నియోజకవర్గ యువ నాయకులు బోయ రాజు,బి.బసిరెడ్డి,జహంగీర్,సూర్య ప్రకాష్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,చిన్న రాముడు,కుమార్,ప్రకాష్,నరసప్ప,సోమశేఖర్,నరేష్,సోహెల్,రామయ్య,శివ, రామచంద్ర పాల్గొన్నారు.

# తహసిల్దార్,డిప్యూటీ తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్లను ఘనంగా సన్మానించిన మండల డీలర్ల అసోసియేషన్

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా తుగ్గలి మండల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రవి ను,డిప్యూటీ తహసిల్దార్ గా బాధ్యతలు సుదర్శన్ ను,సీనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డి ను సోమవారం రోజున మండలంలోని డీలర్ల అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ అధ్యక్షతన రెవెన్యూ అధికారులను శాలవాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం తహసిల్దార్ రవి మాట్లాడుతూ మండలంలో డీలర్ల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరించడానికి
కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్లు పగిడిరాయి డీలర్ సుంకన్న,మామిళ్ళకుంట డీలర్ తిమ్మప్ప,జొన్నగిరి డీలర్ భాస్కర్, తుగ్గలి డీలర్లు వెంకటేశ్వర రెడ్డి,షేక్షావలి, సుదర్శనం,పురుషోత్తం,భీమన్న, అయ్యన్న,గౌరప్ప,ప్రతాప్ నాయుడు, చెన్నంపల్లి శ్రీనివాసులు,బసవయ్య స్వామి,జేఎస్పి నాయుడు నాయక్, రామేశ్వర్ రెడ్డి,సోమేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి మండలంలోని డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు ఎప్పుడిస్తారు..?



## ఆశగా ఎదురు చూస్తున్న అన్నదాతలు

**తెలంగాణ:** వానాకాలం సాగుకు రైతులు సిద్ధమవుతుండగా.. రైతు భరోసా నిధులపై అనిశ్చితి నెలకొంది. గత యాసంగి సాయం అసంపూర్తిగా ఉండటంతో, ఖరీఫ్‌కు కలిపి ఇస్తారా? లేదా అనే సందేహాలు న్నాయి. ఎకరంలోపు పంట సాగు చేస్తున్న సర్వే నంబర్ల సమస్యల వల్ల కొందరికి సాయం అందలేదు. సకాలంలో నిధులు అందకపోతే సాగు పనులు ఆలస్యమై దిగుబడులపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే నేటి కేబినెట్ సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

తెలంగాణలో వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. భూములను దుక్కి దున్ని సిద్ధం చేసుకుని, విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఈసారి వర్షాలు ముందుగానే కురుస్తాయని వాతావరణ శాఖ సూచించడంతో అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే, పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందించే 'రైతు భరోసా' పథకంపై అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకం కింద ఎకరాకు రూ. 12 వేలు రెండు విడతల్లో రూ.6 వేల చొప్పున అందిస్తున్నారు.

గత యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా సాయం ఇప్పటివరకు పూర్తి స్థాయిలో రైతుల ఖాతాల్లో జమ కాలేదు. జనవరి 26వ తేదీ నుంచి ఎకరా, రెండు ఎకరాల చొప్పున విడతల వారీగా ఐదు ఎకరాలలోపు రైతులకు మాత్రమే సాయం అందించారు. ఆ తరువాత నిధుల విడుదల నిలిచిపోయింది. దీంతో, గత యాసంగి సాయం అందని రైతులు, ఈసారి రెండు సీజన్ల (యాసంగి, ఖరీఫ్) సాయం కలిపి ఇస్తారా? లేక ప్రస్తుత ఖరీఫ్‌కు మాత్రమే ఇస్తారా? అనే సందిగ్ధంలో ఉన్నారు. కొందరు రైతులకైతే ఎకరంలో లోపు ఉన్న రైతు భరోసా అందలేదు. సర్వే నెంబర్లలో భూముల లెక్కల తేడా కారణంగా పలువురు రైతులు రైతు భరోసా అందుకోలేదు.

ప్రస్తుతం ఖరీఫ్‌లో పత్తి, కంది, సోయా, వరి, పెసర, జొన్న, మొక్కజొన్న వంటి వివిధ రకాల పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. వీటికి అవసరమైన ఎరువులను సకాలంలో తెప్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున.. ఈసారైనా రైతు భరోసా సాయం పూర్తి స్థాయిలో, సకాలంలో అందుతుందా లేదా అని అన్నదాతలు మదనపడుతున్నారు. పెట్టుబడి సాయం సకాలంలో అందకపోతే, సాగు పనులు ప్రారంభించడంలో జాప్యం జరగవచ్చునని ఇది పంట దిగుబడులపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ అంశంపై త్వరగా స్పందించి, రైతులకు స్పష్టతనివ్వాలని, సకాలంలో సాయం అందించాలని కోరుతున్నారు.

కాగా, కేబినెట్ సమావేశం కానుంది. ఈ భేటీలో రైతు భరోసా పంట పెట్టుబడి సాయం నిధుల విడుదలపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే నైరుతి రాష్ట్రంలోకి ప్రవేశంచటం, రైతులు పంటల సాగుకు సిద్ధమైన నేపథ్యంలో సాయం విడుదలకు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.



## తెలంగాణ కేబినెట్ భేటీ.. 2 పథకాల నిధుల విడుదలపై క్లారిటీ

**తెలంగాణ:** తెలంగాణ కేబినెట్ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఉద్యోగుల సమస్యలు, రైతు భరోసా నిధుల విడుదల, బనకచర్ల ప్రాజెక్ట్, రాజీవ్ యువ వికాసం నిధులు, కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ నివేదిక వంటి అంశాలపై చర్చించనున్నారు. ఉద్యోగులు పెండింగ్ డీఏల విడుదలపై ఆశలు పెట్టుకున్నారు, నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకం నిధుల విడుదలను ఆశిస్తున్నారు, రైతులు రైతు భరోసా తేదీల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

గురువారం తెలంగాణ కేబినెట్ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా ఉద్యోగులు సమస్యలు, రైతు భరోసా స్కీమ్ నిధుల విడుదల తేదీపై క్లారిటీ, బనకచర్ల ప్రాజెక్ట్ అంశం, రాజీవ్ యువ వికాసం నిధుల విడుదల, కాళేశ్వరం ఎన్‌డీఎస్‌ఏ నివేదిక వంటి పలు అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నేటి కేబినెట్ సమావేశంపై ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వారి సమస్యలకు కేబినెట్ భేటీలో పరిష్కారం దొరుకుతుందని.. అలానే పెండింగ్ డీఏ విడుదల అంశంలో కూడా క్లారిటీ వచ్చే అవకాశం ఉంది అంటున్నారు. ఇప్పటికే బుధవారం నాడు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఉద్యోగ సంఘాలు భేటీ అయ్యాయి. ఈ సమావేశంలో వారు అనేక అంశాలపై చర్చించారు. దీంతో నేటి కేబినెట్ భేటీ తర్వాత ఉద్యోగులకు సంబంధించి ఒకటి లేదా రెండు పెండింగ్ డీఏలపై ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు.

అలానే రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కు సంబంధించి కూడా కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది అంటున్నారు. ఇప్పటికే రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి శాంక్షన్ లెటర్ల పంపిణీ వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కేబినెట్‌లో చర్చించి.. రూ. లక్ష వరకు నిధుల విడుదలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది అంటున్నారు.

అలానే నేటి కేబినెట్ భేటీలో రైతు భరోసా పథకం నిధుల విడుదల తేదీ, వర్షాకాలం పంటల సాగుపైనా నిర్ణయాలు ఉండే అవకాశం ఉంది. అలానే ప్రస్తుతం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, లబ్ధిదారలు ఎంపిక, ఇళ్ల నిర్మాణం మొదలు వంటి పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే.. లబ్ధిదారులుగా ఎంపికైన వారికి అధికారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో నేటి కేబినెట్ భేటీలో ఈ పథకం అమలుపై చర్చ జరగనుంది. వీటితో పాటుగా విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలు, భూభారతి చట్టం అమలు, భూదాన్ భూముల వ్యవహారంతో పాటు పలు పెండింగ్ ప్రాజెక్టల గురించి కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది. నేటి కేబినెట్ భేటీపై ఉద్యోగులతో పాటు, నిరుద్యోగులు, అన్నదాతలు అనేక ఆశలు పెట్టుకున్నారు. మరి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి అంటున్నారు జనాలు.

## ముందే జాగ్రత్తపడ్డ పోలీసులు.. లేదంటే హైదరాబాద్‌లో కూడా

**హైదరాబాద్:** ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలుపుతో కర్ణాటకలో సంబరాలు మిన్నంటాయి. అయితే, బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన వేడుకలో తొక్కిసలాట జరిగి 11 మంది మరణించారు, 50 మందికి పైగా గాయపడ్డారు.

ఐపీఎల్2025 విజేతగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలిచింది. ఇక ఆర్సీబీ విజయంతో కర్ణాటకలో సంబరాలు అంబరాన్నం టాయి. అభిమానుల ఉత్సాహం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఒక్క కర్ణాటకలోనే కాక.. మిగతా రాష్ట్రాల్లో కూడా ఆర్సీబీ గెలుపు పట్ల పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టును సన్మానించేందుకు కర్ణాటక ప్రభుత్వం.. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో సభ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ వేడుక కాస్త విషాదంగా ముగిసింది.

ఆర్సీబీ జట్టు మెంబర్స్ చిన్నస్వామి స్టేడియా నికి వస్తున్నారని తెలియడంతో.. పెద్ద ఎత్తున అభిమానులు స్టేడియం వద్దకు చేరుకున్నారు. అయితే అధికారులు ఊహించిన దాని కన్నా ఎక్కువ సంఖ్యలో అభిమానులు రావడంతో వారిని నియంత్రించడం పోలీసులకు కష్టంగా మారింది. చివరకు లాఠీ ఛార్జ్ కూడా చేశారు. ఇంత భారీ ఎత్తున అభిమానులు తరలి రావడంతో తొక్కిసలాట చోటు



చేసుకుంది. ఈ ఘటనలో 11 మంది చనిపోగా.. సుమారు 50 మంది వరకు గాయప డ్డారని అధికారులు తెలిపారు. బెంగుళూరులో జరిగినట్లుగానే హైదరాబాద్‌లో కూడా తొక్కిసలాట జరిగేందుకు అవకాశం ఉండేనని.. కానీ పోలీసుల ముందు జాగ్రత్త చర్యల వల్ల పెను ప్రమాదం తప్పిందంటున్నారు. బుధవారం ఆర్సీబీ జట్టు ఐపీఎల్ కప్పు గెలిచిన తర్వాత హైదరాబాద్‌లో కూడా సంబరాలు జరిగాయి. అభిమానులు ట్యాంక్‌బండ్, అంబేడ్కర్ విగ్రహం దగ్గర, సచివాలయం, తెలుగుతల్లి చౌరస్తా, ఎన్టీఆర్ మార్గాల్లో రోడ్ల మీదకు వచ్చి గెలుపు సంబరాలు నిర్వహించారు.

బైక్‌ల మీద ఫీట్లు చేస్తూ.. రోడ్ల మీద పెద్ద ఎత్తున బాణాసంచ కాల్చారు. ఆ ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాల మీదకు ఎక్కి రచ్చ రచ్చ చేశారు. అతి వేగంతో వాహనాలు నడిపి.. అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో ముందే అప్రమత్తమైన పోలీసులు ఆయా ప్రాంతాలకు చేరుకుని.. వీరిని చెదరగొట్టారు. ఎక్కువ మంది గుమికూడకుండా చర్యలు తీసుకున్నారు. పోలీసులు ఇలా వెంటనే స్పందిచడంతో హైదరాబాద్‌లో పెను ప్రమాదం తప్పిందంటున్నారు. లేదంటే బెంగుళూరులో జరిగినట్లే ఇక్కడ కూడా జరిగేది అంటున్నారు. ఇక బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రితో పాటుగా పలువురు క్రీడా, రాజకీయ ప్రముఖులు విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు కర్ణాటక ప్రభుత్వం 10 లక్షల రూపాయల పరిహారం ప్రకటించింది. ఈ ప్రమాదంలో చనిపోయిన ఓ వ్యక్తి తండ్రి ఆవేదన ప్రతి ఒక్కరిని కదిలి ంచింది. నా కొడుకును ముక్కలు చేయకుండా నాకు అప్పగించండి అంటూ అతడు అధికా రులను వేడుకున్నాడు. ఇక ఈ తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం ఓ కమిటీని వేసింది.

## రేషన్ కార్డు కావాలా.. అయితే రూ.5వేలు కొట్టు!

**తెలంగాణ:** కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఊపందుకుంది. అయితే, కొందరు దీన్ని అదునుగా తీసుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ కార్డు కావాలంటే వేలకు వేలు డిమాండ్ చేస్తున్నారట. ఈ దందా వెనుక మీ సేవా కేంద్రాల నిర్వాహకుల హస్తం ఉందని సమాచారం. పేదలు మాత్రం డబ్బుల్లేక రేషన్ కార్డుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తమవుతోంది. హైదరాబాద్‌లో ఈ తరహా వసూళ్ల పర్వం కొనసాగుతోందని ఆరోపణలు వస్తున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లభించాలంటే రేషన్ కార్డు కచ్చితంగా ఉండాల్సిందే. తెలంగాణలో దాదాపు దశాబ్దం తర్వాత కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారంభించారు. దీంతో చాలా మంది కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసుకుంటున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఫ్రీ గ్యాస్ సిలిండర్ వంటి పథకాలకు అర్హులు కావాలంటే రేషన్ కార్డు కచ్చితంగా ఉండాలి. దీంతో చాలా మంది రేషన్ కార్డుకు అప్లై చేసుకుంటున్నారు.



అయితే దీన్ని అదునుగా తీసుకుని.. కొందరు కొత్త దందా మొదలు పెట్టారు. రేషన్ కార్డు కావాలా.. అయితే రూ.5 వేలు కొట్టు అంటూ పేద, మధ్యతరగతి వారిని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఈ నయా దందా జోరుగా సాగుతుందని ఆరోపణలు వస్తున్నాయి.

గ్రేటర్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల దందా పెద్ద ఎత్తున కొనసాగుతోంది. ముఖ్యంగా మీ సేవ కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్లు ఈ దందా మొదలుపెట్టారని ఆరోపణలు వస్తున్నాయి. రేషన్ కార్డు త్వరగా రావాలంటే.. కనీసం రూ.3000 నుంచి 5,000 వరకు చెల్లించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. డబ్బులిస్తే 15 రోజుల్లో విచారణ పూర్తి చేయించి మీ చేతిలో రేషన్ కార్డు పెడతామంటూ వసూళ్లకు పాల్పడుతున్నారు. దీన్ని గుడ్డిగా నమ్మిన జనాలు ఆ మొత్తం చెల్లిస్తున్నారంటూ వార్తలు వస్తున్నాయి.

రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలో గత రెండు నెలల కాలంలోనే.. మీ సేవా కేంద్రాల ద్వారా సుమారు 2.66 లక్షల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే ఇంత భారీ ఎత్తున రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయి విచారణ పూర్తయిన కార్డుల వివరాలు కేవలం 10 శాతం మాత్రమే ఉన్నాయంటున్నారు. అయితే డబ్బులు ఇచ్చిన వారి దరఖాస్తులనే త్వరగా విచారణ పూర్తి చేసి.. కార్డులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వినిస్తున్నాయి.

ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై దృష్టి సారించి.. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చాలామంది పేదవారు డబ్బులు లేక.. అర్హత ఉండి కూడా రేషన్ కార్డు పొందలేకుండా ఉన్నారని అంటున్నారు.

## 7కే కిలో గోధుములు.. వారికి మాత్రమే..!

**హైదరాబాద్:** రేషన్ కార్డు లబ్ధిదారులకు మూడు నెలలకు సరిపడా సన్నబియ్యం పంపిణీతో పాటు ఒక్కో కార్డుపై 5 కిలోల గోధుమలను రూ.7కే అందిస్తున్నారు. గతంలో రూ.15 వసూలు చేయగా.. ప్రస్తుతం రూ. 7కే కేజీ గోధుమలు ఇస్తున్నారు. అంతకు మించి అధిక ధరలు వసూలు చేస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని సివిల్ సప్లయ్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇక ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ జరుగుతోంది. ఇటీవల 2 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో లబ్ధిదారుల సంఖ్య 3.10 కోట్లకు చేరింది.

హైదరాబాద్ నగరవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా ప్రస్తుతం మూడు నెలలకు సరిపడా సన్నబియ్యం పంపిణీ చురుగ్గా కొనసాగుతోంది. ఈ సారి ముందస్తు రుతుపవనాల నేపథ్యంలో జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని జూన్ నెలలోనే ఒకేసారి తీసుకోవాలని అధికారులు రేషన్ కార్డుదారులకు సూచించారు. దీంతో లబ్ధిదారులు రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యం తీసుకుంటున్నారు.

ఇక హైదరాబాద్ నగరంలో రేషన్‌పై గోధుమలు సైతం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో కార్డు మీద 5 కిలోల గోధుమలు అందిస్తున్నారు. కిలో గోధుమలు సబ్సిడీపై రూ.7కే అందిస్తున్నట్లు హైదరాబాద్ డీసీఎస్‌వో రమేష్ స్పష్టం చేశారు. అంతకు మించి ఏ డీలర్ అయినా వసూలు చేస్తే వారి లైసెన్స్‌లను రద్దు చేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. గతంలో కిలో గోధుమలకు రూ.15 చొప్పున వసూలు చేసేవారు. అయితే లబ్ధిదారుల నుంచి వ్యతిరేకత రావటంతో ప్రస్తుతం రూ. 7కే ఇస్తున్నారు. ఈ నిర్ణయం వినియోగదారులకు ఎంతో ఊరటనిస్తోంది.



ఇక తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవల 2 లక్షల కొత్త రేషన్ కార్డులను సర్కార్ మంజూరు చేసింది. దీంతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 91.83 లక్షలకు చేరుకుంది. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులతో కలుపుకొని 3.10 కోట్లకు పైగా లబ్ధిదారులకు ఆహార భద్రతను కల్పిస్తుంది. కొత్త కార్డుల జారీ ప్రక్రియ మీసేవా కేంద్రాల ద్వారా, ప్రజా పాలన ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి కొనసాగుతోంది.

రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచడానికి, ఇ-పోస్ రసీదులను నెలకు విడిగా (మూడు నెలలకు మూడు రసీదులు) జారీ చేయాలని అలాగే లబ్ధిదారులు ప్రతి నెలకు విడిగా బయోమెట్రిక్ ధృవీకరణ ఇవ్వాలని అధికారులు సూచించారు. రేషన్ సరుకులను అక్రమంగా విక్రయించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. పేదల పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ నిర్ణయాలు లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించడానికి, దళారుల బెడద తగ్గించడానికి దోహదపడతాయని సివిల్ సప్లయ్ శాఖ అధికారులు భావిస్తున్నారు.

## చిలుకూరు బాలాజీ దర్శన వేళలపై గందరగోళం..

**హైదరాబాద్:** చిలుకూరు బాలాజీ ఆలయంలో దర్శన సమయ వేళలపై గందరగోళం నెలకొంది. ఆలయ బోర్డులో ఒక సమయం, సోషల్ మీడియాలో మరో సమయం ఉండటంతో భక్తులు అయోమయానికి గురవుతున్నారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు దర్శనం ఉంటుందని బోర్డులో ఉండగా, సోషల్ మీడియాలో వేరే సమయం చూపిస్తుండటంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఆలయ అధికారులు స్పందించి సరైన సమాచారం అందించాలని భక్తులు కోరుతున్నారు.

హైదరాబాద్‌లోని చిలుకూరు బాలాజీ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. నిత్యం వేలాది మంది భక్తులు ఇక్కడకు వచ్చి బాలాజీని దర్శనం చేసుకుంటారు. ఈ స్వామివారిని వీసా బాలాజీ అని కూడా అంటారు. విదేశాలకు వెళ్లాలని భావించే వారు.. చిలుకూరు బాలాజీ ఆలయంలో 11 ప్రదక్షిణలు చేసి.. మొక్కుకుంటే.. తప్పకుండా వీసా వస్తుందని నమ్ముతారు.

అంతేకాక ఏవైనా కోరికలు తీరాలంటే.. ముందుగా 11 ప్రదక్షిణలు చేసి.. మనసులోని కోరిక గురించి బాలాజీ ముందు కోరుకోవాలి. ఆపై అది నెరవేరిన తర్వాత 108 ప్రదక్షిణలు చేయాలి. ఇక శని, ఆదివారాల్లో భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. నగరం నలువైపుల నుంచి భక్తులు



ఇక్కడకు వచ్చి దర్శనం చేసుకుంటారు. ఇదిలా ఉండగా తాజాగా చిలుకూరి బాలాజీ దర్శన సమమానికి సంబంధించి గందరగోళం నెలకొంది. దీంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు.

చిలుకూరు బాలాజీ దర్శన సమయానికి సంబంధించి తీవ్ర గందరగోళం నెలకొని ఉంది. గుడి వద్ద ఏర్పాటు చేసిన బోర్డులో టైమింగ్స్ ఒకలా ఉంటే.. సోషల్ మీడియాలో మరో టైమింగ్స్ ఉన్నాయి. దీంతో భక్తులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులో దర్శనం వేళల్లో ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు.. అలానే సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అని పేర్కొన్నారు.

కానీ సోషల్ మీడియాలో మాత్రం బాలాజీ దర్శన సమయానికి సంబంధించి వేరే సమయం చూపిస్తుంది. దీని ప్రకారం.. చిలుకూరు బాలాజీ దర్శనం ఉదయం 5 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అని.. అలానే తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్శనం చేసుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. చాలా మంది భక్తులు సోషల్ మీడియాలో వస్తోన్న దర్శనం వేళలే కరెక్ట్ అనుకుని.. ఆ సమయానికి దర్శనానికి వచ్చి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

**ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులో దర్శనం వేళల్లో ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు.. అలానే సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అని పేర్కొన్నారు.**
**కానీ సోషల్ మీడియాలో మాత్రం చిలుకూరు బాలాజీ దర్శనం ఉదయం 5 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అని.. అలానే తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్శనం చేసుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.**

చాలా మంది భక్తులు సోషల్ మీడియాలో ఉన్న టైమింగ్స్ ప్రకారం గుడి దగ్గరకు వచ్చి.. ఆలయం మూసి ఉండటంతో.. గుడి బయటే కొబ్బరి కాయ కొట్టి నిరాశగా వెనుదిరుగుతున్నారు. దీంతో బాలాజీ దర్శనం వేళలకు సంబంధించి ఆలయ అర్చకులు, లేదా అధికారులు సరైన సమాచారాన్ని భక్తులకు తెలిసేలాగా ప్రచారం చేయాలని కోరుతున్నారు. దీనిపై ఆలయ అర్చకులు, లేదా పూజారులు ఎలా స్పందిస్తారో చూడాలి అంటున్నారు.

## మాతృ ప్రేమకు సజీవ సాక్ష్యం..

**జగిత్యాల:** పట్టణంలో తల్లి ప్రేమకు అద్దం పట్టే హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఓ రైతు ఇంట్లో తల్లి ఆవు దూరమవడంతో.. లేగదూడ ఆకలితో అల్లాడిపోయింది. బిడ్డ ఆవేదన చూసి చలించిన రైతు.. దూడను ఆటోలో ఎక్కించుకుని తల్లిని వెతుకుతూ పట్టణం మొత్తం తిరిగాడు. కొత్త బస్టాండ్ వద్ద తల్లి ఆవు కనిపించగా.. బిడ్డను చూసి పట్టలేని ఆనందంతో ఆవు ఆటో వెంట ప్రాణాలకు తెగించి పరుగెత్తింది. ఈ అపురూప దృశ్యం మూగజీవాల్లోని నిస్వార్థ మాతృ ప్రేమకు నిదర్శనంగా నిలిచింది.

తల్లి ప్రేమను వర్ణించానికి మాటలు చాలవు. బిడ్డను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు పడే తపన.. కాసేపు కళ్లముందే కనబడకపోతే తల్లడిల్లిపోయే ఆ మాతృ హృదయం.. తల్లి నిస్వార్థ ప్రేమకు నిదర్శనాలు. అయితే.. వెలకట్టలేని ఈ తల్లి ప్రేమ.. కేవలం మనుషులోనే కాదు మూగజీవాల్లోనూ ఎంత బలంగా ఉంటుందో నిరూపించే.. అపురూప దృశ్యం జగిత్యాల పట్టణంలో ఆవిష్కృతమైంది. మూగజీవాల్లోనూ అదే ఆరాటం, అదే తపన, అదే నిస్వార్థం ఉంటుందని ఈ ఘటన నిరూపించటమే కాదు.. ఈ సంఘటన చూసిన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. తల్లి ప్రేమకు సజీవ సాక్ష్యంగా నిలించింది.

జగిత్యాల పట్టణా శివారు గోవింద్ పల్లెకు చెందిన నరేందర్ అనే ఓ రైతు ఇంట్లో.. ఆవు ఇటీవలే ఓ లేగదూడకు జన్మనిచ్చింది. కొన్ని రోజుల క్రితమే పుట్టిన ఆ లేగదూడ.. తల్లి పాలు తప్ప ఇంకేమీ ఎరుగదు. అలాంటి చిన్ని ప్రాణం.. కంటి ముందు తల్లి కనపడకపోవటంతో అల్లాడిపోయింది. అయితే.. సాయంత్ర సమయంలో తల్లి ఆవు ఇంటి నుంచి వెళ్లిపోయి.. తిరిగి రాకపోవడంతో లేగ దూడ పడిన ఆవేదన వర్ణనాతీతం. ఆ దృశ్యాన్ని చూసి చలించిపోయిన నరేందర్.. తల్లిని బిడ్డను కలిపేందుకు తన ప్రయత్నాన్ని ప్రారంభించాడు. ఆ చిన్నారి దూడను తన ఆటోలో ఎక్కించుకున్నాడు. దూడను వెంటబెటు ్టకుని తల్లిని వెతుకుతూ.. గంటల తరబడి జగిత్యాల పట్టణం మొత్తం కలియతిరిగాడు.

పట్టణం నలుమూలలా వెతికిన తర్వాత.. కొత్త బస్టాండ్ దగ్గర నరేందర్‌కు తల్లి ఆవు కనిపించింది. తన బిడ్డను ఆటోలో చూసిన ఆ తల్లి ఆవుకు పట్టలేని ఆనందం. ఒకవైపు ఆనందం.. మరోవైపు తన బిడ్డ ఆకలితో అల్లాడిపోయిందన్న తపన.. ఆ ఆవు గుండెల్లో అలజడి రేపింది. ఆటోలో ఉన్న తన బిడ్డకు పాలిచ్చేందుకు మాతృహృదయం తల్లడిల్లిపోయింది. ఇంకేం ఆలోచించలేదు.. తన బిడ్డ ఎక్కడ దూరం అయిపోతుందో అన్న భయంతో, ఆకలితో ఉన్న తన బిడ్డకు పాలు ఇవ్వాలన్న తపనతో.. ఆ ఆవు ఆ ఆటో వెంటే పరుగులంకించుకుంది. వాహనాల రద్దీని కూడా లెక్కచేయకు ండా.. ప్రాణాలకు తెగించి బిడ్డ కోసం పరుగెత్తిన ఆ తల్లి ఆవు దృశ్యం.. అక్కడున్నవారి గుండెలను పిండేసింది.

# కేసీఆర్, కేటీఆర్ ప్రమేయంతోనే ఫోన్‌ట్యాపింగ్

అధికారి స్థానంలోకి విశ్రాంత అధికారి ప్రభాకర్‌రావును తీసుకొచ్చిందని, దీని వెనుక ఉద్దేశం ఫోన్ ట్యాపింగేనని ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రమేయంతోనే సదరు విశ్రాంత అధికారి ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఈ కుట్రలో భాగస్వాములైన వారందరూ జైలుకు వెళ్లక తప్పదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మాట్లాడుతూ.. మంత్రి వర్గంలో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. 'పదేళ్ల పాలనలో తెలంగాణకు దక్కాల్సిన 968 టీఎంసీల జలాలపై భారాస నోరు మెదపలేదు. ఏపీ మాజీ సీఎం జగన్‌తో నాడు చెట్టాపట్టాలేసుకుని తిరుగుతూ రాష్ట్ర అవసరాల్ని పట్టించుకోలేదు. బనకచర్ల అంశంలో తెలంగాణకు రావాల్సిన వాటాలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. రూ.1.26 లక్షల కోట్లతో కట్టిన కాళేశ్వరంతో ఇప్పటి వరకు తోడింది వంద టీఎంసీలే. బడా కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకే ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఫలితంగా బీటలు వారింది' అని విమర్శించారు.

## క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధికి సహకరిస్తాం

హైదరాబాద్: ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు ఆదివారం జూబ్లీహిల్స్‌లో సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని దత్తాత్రేయుడు అభినందించారు. రాష్ట్రంలో క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధికి అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు ఇవ్వండి

నల్లకుంట: బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత కోరారు. ఆదివారం హైదరాబాద్ విద్యానగర్‌లోని బీసీభవన్‌లో కృష్ణయ్యతో ఆమె భేటీ అయ్యారు. బీసీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. 'త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. శాసనసభలో బిల్లు పాస్ చేయించి రాష్ట్రపతికి పంపించామని చెబుతూ.. అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ అంశంలో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావడానికి ఆర్.కృష్ణయ్యను కలిశాను. జులై 17న నిర్వహించ తలపెట్టిన రైల్‌రోకో విజయవంతానికి మద్దతు కోరా' అని వివరించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 'కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. ఈ అంశంపై రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఎవరు ముందుకు వచ్చినా నా మద్దతు ఉంటుంది. బీసీల పోరాటానికి కవిత ముందుకు రావడం అభినందనీయం' అని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, యునైటెడ్ ఫులే ఫ్రంట్ అధ్యక్షుడు శివశంకర్, సంఘాల నేతలు రామకృష్ణ, అనంతయ్య, మల్లేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం దృష్టిని మళ్లించేందుకే ఇరాన్‌పై అమెరికా దాడులు

అబిడ్స్: ఇరాన్‌లోని అణు కేంద్రాలపై అమెరికా దాడులను హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. ఈ మేరకు ఆయన ఆదివారం 'ఎక్స్'లో ఓ వీడియో పోస్టు చేశారు. "ఈ దాడులు అంతర్జాతీయ చట్టానికి, అమెరికా రాజ్యాంగానికి విరుద్ధం. ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలను రేకెత్తించింది. ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పశ్చిమాసియా ప్రాంతాన్ని మరింత సంఘర్షణలోకి నెట్టివేసే ప్రమాదం ఉంది. ఈ దాడుల ద్వారా అమెరికా పాలస్తీనియన్లపై జరుపుతున్న దాడులను కప్పిపుచ్చుకునేందుకు, ప్రపంచం దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తోంది. 5-10 ఏళ్లలో ఇరాన్ 90% యురేనియం నిల్వలు చేసుకొని తీరుతుంది. ముస్లిం, అరబ్ దేశాలు ఇక ఇజ్రాయెల్ బ్లాక్‌మెయిలింగ్‌ను ఏమాత్రం భరించకుండా తమకు తాము రక్షణ పొందేందుకు అణు బాంబులు తయారు చేసుకునే అవకాశం లేకపోలేదు. ఇరాన్ వద్ద ఇక ఏమీ మిగిల్లేదని అమెరికా రక్షణ వ్యవహారాల అధిపతి చేసిన ప్రకటన దేనికి సంకేతం? పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభమైతే పరిస్థితి ఏమిటి? పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అమెరికా వెళ్లి ట్రంప్‌తో కలిసి భోజనం చేసింది.. ట్రంప్‌నకు నోబెల్ శాంతి బహుమతిని ఇవ్వాలని డిమాండ్ చేసింది ఇందుకోసమేనా?' అని ఒవైసీ ప్రశ్నించారు.

## 'రేషన్'కు 76,842 మంది అనర్హులు

హైదరాబాద్: రాష్ట్రంలో అనుమానాస్పద రేషన్ కార్డులపై క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియ పూర్తయింది. గత 6 నెలల్లో రేషన్ తీసుకోనివారి వివరాలను అధికార యంత్రాంగం పరిశీలించింది. ఈ మేరకు లబ్ధిదారుల్లో 76,842 మంది అనర్హులుగా లెక్క తేలింది. ఈ వివరాలను పౌర సరఫరాలశాఖ జిల్లాలవారీగా కలెక్టర్లకు పంపించింది. కొద్ది రోజుల్లోనే వారిని రేషన్ లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించనున్నట్లు తెలిసింది. ఇకనుంచి వారికి రేషన్ కోటా నిలిపివేయనున్నట్లు పౌర సరఫరాలశాఖ వర్గాలు తెలిపాయి. రేషన్ లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం ఇస్తున్నప్పటికీ చాలామంది తీసుకోవడం లేదు. ఇలా కనీసం గత 6 నెలలుగా రేషన్ తీసుకోని వారిని అనుమానాస్పద రేషన్ లబ్ధిదారులుగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వారి వివరాల్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. పౌర సరఫరాలశాఖ ఈ వివరాల్ని జిల్లా కలెక్టర్లకు పంపించి మండల స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ద్వారా స్థానికంగా విచారణ జరిపించింది. ఇందులో అర్హులు, అనర్హులను గుర్తించి ఆ వివరాల్ని పౌరసరఫరాలశాఖకు పంపించగా, రేషన్ జాబితా నుంచి తొలగించాలని నిర్ణయించింది. వలసలు, రెండుచోట్ల పేర్లు.. అనుమానాస్పద లబ్ధిదారుల్లో 60 శాతం మంది అనర్హులుగా తేలారు. ఇందులో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు, చనిపోయినవారు, రెండుచోట్ల రేషన్ కార్డుల్లో పేర్లున్నవారు ఉన్నట్లు గుర్తించారు. క్షేత్రస్థాయి వివరాల ఆధారంగా పంపిన నివేదికలతో వారిపేర్లను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. అనర్హులుగా తేలినవారు హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మేడ్చల్ జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు.



# ఇరాన్ అమెరికా యుద్ధం

టెహ్రాన్/టెల్ అవీవ్/వాషింగ్టన్/న్యూఢిల్లీ/మాస్కో: పచ్చగడ్డి వేస్తే భగ్గున మండే శత్రుత్వంతో పరస్పర దాడులు చేసుకుంటున్న ఇరాన్, ఇజ్రాయెల్ మధ్యలోకి అగ్రరాజ్యం హఠాత్తుగా వచ్చి భీకరదాడులతో పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలను మరింత ఎత్తుకు ఎగదోసింది. పర్వతగర్భంలో పటిష్ఠంగా, రహస్యంగా ఉన్న ఫోర్డో యురేనియం శుద్ధి కర్మాగారాన్ని బద్దలుకొట్టే లక్ష్యంతో అమెరికా యుద్ధవిమానాలు వేల కేజీల బరువైన అతిభారీ బాంబులతో విరుచుకుపడ్డాయి.

ఇరాన్ రాజధాని సమీప ఫోర్డో అణుకేంద్రంపై శనివారం అర్ధరాత్రిదాటాక గంటలకు జీబీయూ%-%57 ఏ/బీ మ్యాసివ్ ఆర్డ్‌నెన్స్ పెనిట్రేటర్(ఎంఓపీ) గైడెడ్ బాంబులను అమెరికా బీ2ఏ స్పిరిట్ స్టెల్త్ బాంబర్ విమానాలు జారవిడిచాయి. ఈ బాంబులు 200 అడుగుల లోతుకు చొచ్చుకెళ్లి అక్కడి భూగర్భాన్ని బద్దలుకొట్టాయి. నతాంజ్ అణుకేంద్రంపైనా అమెరికా ఇవే బాంబులను వేసింది. మొత్తంగా 14 జీబీయూ బాంబులను ఉపయోగించినట్లు అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, జనరల్ డేనియల్ కెయిన్ వెల్లడించారు.

ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్..

శనివారం అర్ధరాత్రిదాటగానే 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్'పేరిట ఈ దాడులను చేసింది. అమెరికాలోని మిస్సోరీలోని వైట్‌హ్యాన్ వైమానిక స్థావరం నుంచి ఆరు బీ%-%2ఏ విమానాల దండు దండయాత్ర మొదలైంది. ఏకధాటిగా 37 గంటలపాటు ప్రయాణించి, మార్గమధ్యంలో గాల్లోనే ఇంధనాన్ని నింపుకుంటూ 11,400 కిలోమీటర్లు ప్రయాణించిమరీ ఫోర్డో, నతాంజ్ అణుకేంద్రాలపై ఒక్కోటి దాదాపు 14,000 కేజీల బరువుండే 14 బంకర్ బస్టర్ బాంబులను పడేశాయి. ఆ తర్వాత ఇస్ఫహాన్ అణుకేంద్రంపై అమెరికా జలాంతర్గామి 30 టోమాహాక్ క్రూజ్ క్షిపణులను ప్రయోగించింది. ఈ మూడు అణుకేంద్రాలపై 75 దాకా గైడెడ్ క్షిపణులను ప్రయోగించి విధ్వంసం సృష్టించింది. మొత్తంగా 125 విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. కొన్ని విమానాలు దాడిచేయగా మిగతావి శత్రుసేనలను తికమక పెట్టేందుకు వేర్వేరు దిశల్లో చక్కర్లు కొట్టాయి. మెరుపువేగంతో దాడులుచేసి తిరిగి తమతమ స్థావరాలకు చేరుకున్నాయి.

యుద్ధ, రవాణా, ఇంధన విమానాలు ఈ 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్'లో పాల్గొన్నాయి. అమెరికా దాడుల్లో అణుకేంద్రాల్లో మౌలికవసతులు ఏ స్థాయిలో నాశనమయ్యాయో ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయితే పర్వతం పైభాగంలో ఆరు భారీ రంధ్రాలు పడ్డట్లు తాజాగా తీసిన 'ప్లానెట్ ల్యాబ్స్ పీబీసీ'ఉపగ్రహ ఫొటోల్లో కనిపించింది. అయితే అణుబాంబు తయారీని అడ్డుకునేందుకు బాంబులేశామని, ఇరాన్‌లో యుద్ధాన్ని ఎగదోసి, ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశ్యం తమకు లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టంచేశారు. అయితే అణుబాంబు తయారీ సామర్థ్యాన్ని ఇరాన్ సంతరించుకోవద్దనే లక్ష్యంతోనే తాము యుద్ధంలో పాల్గొన్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సైనికచర్యను సమర్థించుకున్నారు.

తమపై ప్రతిదాడి చేస్తే మిగతా లక్ష్యాలపై దాడులు తప్పవని ఇరాన్‌ను హెచ్చరించారు. అయితే దాడుల తర్వాత ఆయా అణుకేంద్రాల నుంచి ఎలాంటి అణుధార్మికత వెల్లడైన ఛాయలు కనిపించలేదని అంతర్జాతీయ అణుఇంధన ఏజెన్సీ స్పష్టంచేసింది. దాడికి ముందే అక్కడి నుంచి యురేనియం నిల్వలను తరలించినట్లు ఇరాన్ అధికారులు వెల్లడించారు.

ఊహించనిస్థాయిలో దెబ్బకొడతాం: అబ్బాస్

ఓవైపు అణు మధ్యవర్తిత్వం కోసం స్వాగతం పలుకుతూ మరోవైపు సమరాగ్నిని రాజేస్తున్న అగ్రరాజ్యాన్ని ఊరికే వదిలిపెట్టబోమని ఇరాన్ ప్రతిజ్ఞచేసింది. చరిత్రలో ఎన్నడూలేని స్థాయిలో దాడులుచేసి బదులు తీర్చుకుంటామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ప్రకటించారు. ఇస్తాంబుల్‌లో జరుగుతున్న ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోపరేషన్ సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన అబ్బాస్ ఆదివారం మీడియాతో మాట్లాడారు.

"దౌత్యనీతిని కాలరాస్తూ అమెరికా మాపై దాడులకు తెగబడింది. మేం దౌత్యాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి దేశ రక్షణ కోసం భీకరపోరు చేయాల్సిన తక్షణావసరమిది. దుస్సాహసంతో దారుణంగా దాడులు చేసిన యుద్ధోన్మాద అమెరికా తదుపరి తీవ్ర పర్యావసానాలకు బాధ్యతవహించాల్సి ఉంటుంది. అమెరికా చర్యలకు ఇరాన్ తన సైన్యంతో బదులుతీర్చుకుంటుంది.

దేశ భద్రత, జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు ఇరాన్ పాటుపడుతుంది"అని అబ్బాస్ అన్నారు. మరోవైపు తమపై దాడిచేసిన ఇజ్రాయెల్‌పైనా ఇరాన్ ఆదివారం మిస్సైళ్లను ప్రయోగించింది. తన అమ్ములపొదిలోని మధ్యస్థ శ్రేణి ఖుర్రమ్‌షహర్%-%4 క్షిపణిను సైతం ఇరాన్ ప్రయోగించింది. ఇది ఒకేసారి 1,500 కేజీల బరువైన వేర్వేరు వార్‌హెడ్లను ఏకంగా 2,000 కిలోమీటర్లదాకా మోసుకెళ్లగలదు. ఈ క్షిపణిని ఈ యుద్ధంలో వాడటం ఇదే తొలిసారి అని తెలుస్తోంది.

**దాడులను పొగిడిన ఇజ్రాయెల్**

ఇరాన్‌పై అమెరికా దాడి చేయడాన్ని ఇజ్రాయెల్ స్వాగతించింది. ఇదొక అద్భుత, సాహసోపేత, చరిత్రాత్మక ఘటనగా అభివర్ణించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ, అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్ మీడియాతో మాట్లాడారు. "దాడులు చేయాలని కోరాం. కానీ అమెరికా నిర్ణయం ముందస్తుగా మాకుతెలీదు. ఇదొక చారిత్రక నిర్ణయం.

అమెరికా నేరుగా దాడులు చేస్తున్నందున ఇక మేం దాడులు చేయబోమని అనుకోవద్దు. ఇరాన్ మా భూభాగాలపై క్షిపణులు వేస్తోంది. మేం వాటికి బదులు చెప్పాలి"అని ఇసాక్ అన్నారు. ఆదివారం సైతం ఇరాన్‌లోని డజనుకుపైగా మిలటరీ స్థావరాలపై దాడులుచేశామని చెప్పారు. అయితే ఆస్పత్రులు, మెడికల్ సెంటర్లపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోందని ఇరాన్ ఆరోపించింది. ఆదివారం నాటికి ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటిదాకా ఇరాన్‌లో 865 మందిదాకా చనిపోయారని, 3,396 మంది గాయపడ్డారని వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే 'హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్'సంస్థ ప్రకటించింది. మరోవైపు ఇరాన్ సుప్రీంనేత అయతొల్లా అలీ ఖమేనీని అత్యంత సురక్షిత బంకర్‌కు తరలించినట్లు తెలుస్తోంది. తమ దేశంలో 24 మంది చనిపోయారని, వేయి మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ పాత లెక్కలనే చెబుతోంది

**మద్దతు కూడగట్టే పనిలో ఇరాన్**

ఇరాన్‌పై దాడులను చైనా, రష్యా తీవ్రంగా ఖండించాయి. దాడుల తర్వాత ఇరాన్‌కు ప్రపంచదేశాల నుంచి సైనిక సాయం పెరుగుతుందని రష్యా వ్యాఖ్యానించింది. ఈ మేరకు రష్యా మాజీ అధ్యక్షుడు, దేశ భద్రతామండలి అధ్యక్షుడు దిమిత్రీ మెద్వదేవ్ 'ఎక్స్' లో ఒక పోస్ట్ పెట్టారు. "దాడుల కారణంగా ఆ అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదు.

పైగా ఇరాన్‌కు బయటి మద్దతు పెరుగుతోంది. అణువార్‌హెడ్‌లు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి"అని అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మంతనాలు జరిపేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ ఆదివారం మాస్కోకు వెళ్లారు. భేటీ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

జలసంధి దిగ్బంధం!!

ప్రపంచ చమురు జీవనాడికి పేరొందిన హోర్ముజ్ జలసంధిని మూసేస్తామని ఇరాన్ బెదిరించింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయానికి ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. అయితే జాతీయ ప్రయోజనాలపై కీలక నిర్ణయాలు తీసుకునే 'సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్'ఇంకా దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

అది కూడా ఆమోదిస్తే జలసంధి ద్వారా ముడి చమురు, సహజవాయువు రవాణా నౌకల రాకపోకలు స్తంభించిపోనున్నాయి. దాంతో ఇంధన కొరత ఎక్కువై, గిరాకీ పెరిగి, పెట్రో ధరలు మరింత అధికంకానున్నాయి. భారత్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉండే ప్రమాదముంది.

మరోవైపు, అమెరికా జోక్యం, బాంబు దాడులతో పశ్చిమాసియా ఉద్రిక్తతలు నెలకొనడంతో ఆదివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్‌తో భారత ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఉద్రిక్తతలపై మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ వివరాలను మోదీ తన 'ఎక్స్'ఖాతాలో వెల్లడించారు.

# మోడీకి కలిసి వస్తున్న విఫల ప్రతిపక్షం !

బాధ్యతలేని ప్రతిపక్షాల కారణంగా మోడీ ప్రభుత్వానికి చెక్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తన బాధ్యతను సరిగా నిర్వహించలేక పోతోంది. దేశం ఏమైపోతున్నా పట్టించుకోవడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా సమస్యలపై చర్చిస్తారని ఆశిస్తున్న దేశ ప్రజల అడియాశలు కాక తప్పడం లేదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతిపై తల్లీకుమారులు సోనియా, రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి అహంకారానికి ఇది పరాకాష్ట అని చెప్పాలి. ఇకపోతే అనవసర సమస్యలపై మాట్లాడుతున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చకు సిద్ధంగా ఉండడం లేదు. ఒకప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలను చూస్తే అధికార పక్షం వణికి పోయేది. ఏ సమస్యను ఎక్కడ లేవదీస్తారో అన్న భయం ఉండేది. ప్రతిపాదనల్లో కోతలు విధించేవారు. సవరణలకు పట్టుబట్టేవారు. అదనపు కేటాయింపులు జరిగేలా చూసేవారు. కమ్యూనిస్టుల ప్రధానంగా ఈ పాత్ర పోషించేవారు. కానీ కమ్యూనిస్టులు లేకపోవడం, ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా అలవాటై పోవడం వల్ల ప్రతిపక్ష బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సమావేశాల్లో ఒక్కో సమస్యపై చర్చించినా సమయం సరిపోదు. కానీ కాంగ్రెస్, ఇతర విపక్ష సభ్యులు అనవసర సమస్యలను నెత్తికి ఎత్తుకుని సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నాయి. అభివృద్ధి పేరుతో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొడుతూ కాలక్షేపం చేస్తోంది. పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ది అన్నది ఎండమావిగానే గుర్తించాలి. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని మోడీ పదేపదే చెబుతున్నారు. అయితే పెరుగుతున్న ధరలతో సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే.. ఎండమావిని చూపి నీళ్లు తాగమనే మాటలు చెబుతున్నారన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని పదేపదే చెబుతున్నారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం


# నిర్మాతగా రామ్ పోతినేని..!

హీరోలు నిర్మాతలు అయినంత తేలికగా నిర్మాతలు హీరోలు కాలేరు. కానీ అప్పుడప్పుడు టెక్నీషియన్స్ కూడా హీరోలుగా తమ అదృష్టం పరీక్షించుకుంటూ ఉంటారు. నిజానికి దర్శకులు చాలామంది తమకు నచ్చిన కథను నిర్మాతగా మారితేనే చేయగలమనే నమ్మకంతో ప్రొడ్యూసర్స్ అవుతుంటారు. హీరోలు కూడా తమకు నచ్చిన దర్శకుడిని, నచ్చిన కథను తెర మీద చూసుకోవడానికి నిర్మాతలుగా మారుతుంటారు. అయితే కొందరు కేవలం తామే హీరోలుగా నటించడం కాకుండా కథానుగుణంగా యంగ్ టాలెంట్ నూ ప్రోత్సహిస్తూ ఉంటారు. నాని అలా 'అ', 'హిట్' చిత్రాలను నిర్మించాడు. 'హిట్ –3'లో తానే హీరోగా చేశాడు. విజయ్ దేవరకొండ కూడా తనతో 'పెళ్ళిచూపులు' సినిమా తెరకెక్కించిన దర్శకుడు తరుణ్ భాస్కర్ హీరోగా 'మీకు మాత్రమే చెబుతా' మూవీని తీశాడు. తాజాగా యంగ్ హీరో ఉస్తాద్ రామ్ పోతినేని సైతం నిర్మాతగా మారబోతున్నాడని తెలుస్తోంది.



ప్రస్తుతం రామ్ కు గడ్డు కాలం నడుస్తోంది. అతని చిత్రాలన్నీ బాక్సాఫీస్ బరిలో వరుసగా ఫెయిల్ అవుతున్నాయి. 'స్కంద, డబుల్ ఇస్మార్ట్' పరాజయాల నుండి కాస్తంత కోలుకున్న రామ్ ఇప్పుడు 'ఆంధ్రా కింగ్ తాలుకా' సినిమాలో నటిస్తున్నాడు. ఆంధ్రా కింగ్ గా ఉపేంద్ర నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ మహేశ్ బాబు దీనికి దర్శకుడు. ఈ సినిమా కోసం రామ్ గీత రచయితగానూ మారాడు. అలానే త్వరలో నిర్మాత అవుతున్నాడని సమాచారం. విశేషం ఏమంటే... ఇప్పటికే తెలుగు సినిమా రంగంలో రామ్ పెద్దనాన్న రవికిశోర్ 'స్రవంతి మూవీస్' పేరుతో సినిమాలు నిర్మిస్తున్నారు. రామ్ తోనే కాకుండా ఆయన బయటి హీరోలతోనూ సినిమాలు తీస్తున్నారు. అయితే... పెదనాన్న నీడలో కాకుండా తన అభిరుచికి తగ్గట్టుగా సినిమాలు నిర్మించాలని రామ్ భావించాడట. అందుకే ఓన్ బ్యానర్ పెట్టబోతున్నాడని తెలిసింది. తొలి చిత్రం ద్వారా ఓ కొత్త దర్శకుడిని రామ్ పరిచయం బోతున్నాడట. అయితే ఈ సినిమాలో రామ్ నటిస్తాడా? వేరే వాళ్ళతో కేవలం మూవీ మాత్రం నిర్మిస్తాడా అనేది తెలియాల్సి ఉంది. 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ విడుదలైన తర్వాత ఓన్ బ్యానర్ కు సంబంధించిన ప్రకటన వస్తుందని తెలుస్తోంది.



## పెళ్లి తర్వాత మెగా కోడలి మొదటి సినిమా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్‌నిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య– వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.



## నిహారికకు ఇష్టం లేకుండా పెళ్లి చేశాం..

మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు. నాగబాబుకు కొడుకు వరుణ్ తేజ్, కూతురు నిహారిక ఉన్నారు. ముకుంద సినిమాతో వరుణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మంచి వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుణ్ తనకంటూ అభిమానులను సంపాదించుకున్నాడు. ఏడాది క్రితం హీరోయిన్ లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్న వరుణ్ కొన్నేళ్లుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఒక కొరియన్ హర్రర్ కథ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నాడు. నిహారిక కొణిదెల.. మెగా కాంపౌండ్ నుంచి ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఏకైక వారసురాలు. ఒక మనసు సినిమాతో ఆమె టాలీవుడ్ కు పరిచయమైంది. అయితే మొదటి సినిమాతోనే విమర్శలు అందుకున్న నిహారిక ఆ తరువాత పలు సినిమాల్లో నటించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది.



## నా బాడీ నా ఇష్టం : శృతిహాసన్

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్ట్రబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు.



## వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ

హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోం ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కని తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫోటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైంది అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,